

19 వ వసంతంలోకి ...

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శనివారం 17-01-2026 పేజీలు : 13


# సింహగిరి లో గజేంద్ర మోక్షం..

2వ పేజీలో



- ఉత్సవం రామావతారంలో దర్శనమిచ్చిన సింహాద్రి అప్పన్న
- పూల తోటలో శాస్త్రోక్తంగా క్రతువు
- సింహాచలంలో గజేంద్ర మోక్ష మహోద్భుతం
- భక్తులతో కిటకిటలాడిన అప్పన్న కొండ

# నగరం బోసిపోయింది!

- నిర్మానుష్యంగా మారిన విశాఖ రహదారులు
- సంక్రాంతి పండుగతో ఊర్లు వెళ్లిన జనం
- 14, 15 ,16 తేదీలలో దర్శనమిచ్చిన ఖాళీ రోడ్లు
- పలు వాణిజ్య దుకాణాలు మూసివేత



2వ పేజీలో

# పద్మనాభం లో తప్పిన పెను ప్రమాదం..!



3వ పేజీలో

- జనాల్లోకి దూసుకుపోయిన గుర్రం, ఎడ్లు
- స్వల్ప గాయాలతో బయటపడ్డ ఏడుగురు వ్యక్తులు
- సకాలం లో పోలీసుల స్పందనతో తప్పిన ముప్పు..
- హుటాహుటిన బాధితుల ను 108 ద్వారా హాస్పిటల్ కి తరలింపు


# ఆనందపురంలో యువకుడు బరితెగింపు..!



3వ పేజీలో

- ప్రేమోన్మాదికి సంకెళ్లు..?
- తన ప్రేమించిన అమ్మాయికి మరొకరితో వివాహంతో కక్ష..!!
- అర్ధరాత్రి బైక్ దగ్ధం..!
- ఆనందపురం పోలీసుల నిర్లక్ష్యం తో వచ్చిన సమస్య
- పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం
- చివరకి వేధింపులు,ఆస్తి నష్టం
- సీపీ సీరియస్ తో విచారణ వేగవంతం

# ప్రాణం తీసిన ఆవేశం..!!



- ఆత్మహత్య చేసుకున్న మైనర్ బాలిక
- కొత్త చీర కొనివ్వలేదనే కోపంతో ఈ అఘాయిత్యం
- కన్నీటి పర్యంతమవుతున్న కుటుంబ సభ్యులు
- పండగ తో తల్లిదండ్రులకు గర్భశోకం..!
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలిక తల్లి

(వార్త 3వ పేజీలో)

# నగరం బోసిపోయింది..!

- ఫుట్ పాత్ వ్యాపారాలు నిలిపివేత
- రోడ్లపై కనిపించని జనం
- తగ్గిన వాహనాల రద్దీ
- ఎట్టకేలకు ట్రాఫిక్ పోలీసులకు మనశాంతి..!

**విశాఖపట్నం, జనవరి 16, మేజర్‌న్యూస్:** నగరం బోసిపోయింది. ఎటు చూసినా జనాలు లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. సంక్రాంతి సందర్భంగా ప్రజలంతా సొంత గ్రామాలకు తరలి వెళ్లడంతో ఈ రహదారులు వెలవెలబోతున్నాయి. 14, 15, 16 తేదీలలో వరుసగా మూడు రోజులు రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. ప్రజలు సంక్రాంతి పండుగకు తమ సొంతూళ్లకు పయణమవడంతో నగరంలో రోడ్లు ఖాళీగా మారాయి. మామూలు రోజులలో వేలాది వాహనాలతో రోడ్లు కిక్కిరిసిపోయేవి. ప్రస్తుతం సంక్రాంతి పండగ సెలవులు రావడంతో అందరూ పండగ మూడ్ లోకి వెళ్లిపోయారు. సొంత ఊర్లలో సంక్రాంతి సంబరాలు చేసుకుంటున్నారు. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా సంక్రాంతి పండుగ సమయంలో విశాఖపట్నం రహదారులు నిర్మానుష్యంగా మారాయి, ఎందుకంటే చాలా మంది ప్రజలు సెలవుల కోసం తమ సొంత గ్రామాలకు వెళ్లడంతో ట్రాఫిక్ తగ్గింది. సాధారణంగా రద్దీగా ఉండే నగరంలోని ప్రధాన వీధులు, జంక్షన్లు ఖాళీగా కనిపించాయి. ఇది పండుగ వాతావరణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చింది. అయితే పండుగకు ముందు షాపింగ్ రద్దీ ఉండేది. నగరంలోని ఉద్యోగులు, నివాసితులు సంక్రాంతి సందర్భంగా తమ సొంత గ్రామాలకు వెళ్ళడంతో విశాఖపట్నం ప్రధాన రహదారులపై ట్రాఫిక్ గణనీయంగా తగ్గింది. రద్దీగా ఉండే జగదాంబ జంక్షన్, గాజువాక వంటి ప్రాంతాలు కూడా నిర్మానుష్యంగా మారాయి. పల్లెలకు వెళ్లలేని వారికి నగరంలోనే పల్లె వాతావరణాన్ని కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. హరిదాసులు, డూడూ బసవన్నల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. ఒకవైపు రోడ్లు ఖాళీగా ఉన్నప్పటికీ, పండుగ అవసరాల కోసం షాపింగ్ చేసేవారి రద్దీతో వాణిజ్య ప్రాంతాల్లో సందడి కొనసాగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా నగరంలో నెలకొన్న ఈ దృశ్యం, ప్రజల సంప్రదాయాలకు, సొంతూళ్లపై వారికున్న అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది. ఎప్పుడు బిజీ బిజీగా ఉండే విశాఖ హదారులు పండుగ నేపథ్యంలో ఖాళీ అయ్యాయి. ట్రాఫిక్ అస్సలు లేదు. ట్రాఫిక్ కానిస్టేబుల్స్‌కు కూడా పెద్దగా పని లేదు. నగరం అంతా నిర్మానుష్యంగా మారిపోయింది. సంక్రాంతి సెలవులను ఎంజాయ్ చేసేందుకు పట్నం వాసులంతా పల్లెలకు క్యూ కట్టారు. ఏడాది పాటు కన్నవారికి, కుటుంబసభ్యులకు దూరంగా ఉండే వాళ్లంతా పెద్ద పండగను అందరితోకలిసి జరపుకునేందుకు తరలివెళ్లారు. సంక్రాంతి అంటేనే చాలావరకు విశాఖ నగరం ఖాళీ అయిపోతుంది. మద్దిలపాలెం, హనుమంతవాక జంక్షన్, మధురవాడ కార్ షెడ్ ప్రాంతం, జగదాంబ జంక్షన్, పూర్ణ మార్కెట్, కంచరపాలెం ఇలా నగరంలోని పలు ప్రాంతాలు ఎప్పుడు రద్దీగా ఉండేవి. ఈ రద్దీ సమయంలో రోడ్డు దాటాలంటే పాదచారులు చాలా అవస్థలు పడేవారు. కానీ నేడు సంక్రాంతి పండగ సందర్భంగా చాలామంది తమ ఊర్లకు వెళ్లడంతో నగరంలోని రద్దీగా ఉండే ప్రధాన రహదారులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు సుమారు మూడు రోజులపాటు పండగ జరుపుకోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.

# సింహగిరి లో గజేంద్ర మోక్షం..

**సింహాచలం, జనవరి 16, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలంలో శుక్రవారం నిర్వహించిన గజేంద్ర మోక్షం ఉత్సవం అత్యంత వైభవంగా, భక్తుల మనసులను హత్తుకునేలా జరిగింది. ఆధ్యాత్మిక వాతావరణం, వేదమంత్రాల నాదం, కళా వైభవం కలగలిసి సింహగిరి సాక్షిగా నిలిచింది. ఈ విశిష్ట ఘట్టానికి స్వామివారు రామావతారంలో అలంకృతులై భక్తులకు అభయ హస్తం ప్రసాదించారు. కొండపై ఆలయం నుంచి మెట్ల మార్గం ద్వారా తొలి పవంచా దాటి, మంగళ వాయిద్యాలు, నాదస్వరాలు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఊరేగింపు అట్టహాసంగా సాగింది. కళాకారుల కోలాటాలు, నృత్య ప్రదర్శనలు ఉత్సవ శోభను మరింత పెంచగా, భక్తుల జయజయధ్వానాలతో సింహాచలం మారుమోగింది. అనంతరం స్వామివారు కొండ దిగువన ఉన్న లిపూల తోట ఉద్యానవనంకు వేంచేసి, అక్కడ శాస్త్రోక్తంగా 'గజేంద్ర మోక్షం' క్రతువు నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు పూల తోటలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ స్థానాచార్యులు టి.పి. రాజగోపాల్ పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు మరియు వైదిక బృందం పాంచరాత్రాగమ శాస్త్రం ప్రకారం క్రతువును శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. ముందుగా విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం జరిపి, అనంతరం విశేష ఆరాధన, మంగళ నిరంజనం సమర్పించారు. భాగవతంలోని అత్యంత హృద్యమైన ఘట్టమైన



'గజేంద్ర మోక్షం' పారాయణం అర్చకులు భక్తిభావంతో గానం చేయగా, భక్తులు తన్మయత్వంతో ఆలకించారు. ఈ సందర్భంగా స్థానాచార్యులు డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ, "భగవంతుడు కేవలం మనుషులకే కాకుండా, ఆపదలో ఉన్న మూగ జీవాలను సైతం రక్షించే కారుణ్యమూర్తి. గజేంద్ర మోక్షం ఆ దయార్ద్ర స్వరూపానికి శాశ్వత నిదర్శనం. ఆ మహత్తర సందేశాన్ని లోకానికి చాటేందుకే ఈ ఉత్సవం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సింగం రాధ, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, వాడ్రేవు రమణమూర్తి, ఇతర పర్యవేక్షణ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం గ్రామ తిరువీధుల్లో స్వామివారి ఊరేగింపు సాగి, భక్తులకు దివ్య దర్శనం కల్పించారు. చివరగా తీర్థ--ప్రసాద వినియోగంతో కార్యక్రమం మంగళకరంగా ఘనంగా ముగించారు.

# మందుబాబులు పై పోలీసులు పంజా..!

- బహిరంగ మద్యం సేవిస్తున్న మందుబాబుల పై పోలీసుల ఉక్కుపాదం
- శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా నగరవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ లు
- సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో కేసుల నమోదు

**విశాఖ క్రైం, జనవరి 16, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రజా శాంతి, క్రమశిక్షణను కాపాడేందుకు విశాఖ సిటీ పోలీసులు కఠిన చర్యలకు ప్రాంభించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం ద్వారా ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్న వారిపై పోలీసులు పంజా విసిరారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో నగర పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ పరిసరాలు, పార్కులు, బీచ్ రోడ్లు, ప్రధాన కూడళ్లు, నిర్మానుష్యం ప్రాంతాల్లో అలాగే రహదారుల పక్కన వంటి జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలను పోలీసులు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న పలువురు వ్యక్తులను పోలీసులు గుర్తించి పట్టుకుని, నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. బహిరంగ మద్యం సేవించడం తో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, అసభ్య ప్రవర్తన, మహిళలు మరియు పిల్లలకు భయాందోళనలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలు సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంటూ, ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ముఖ్యంగా యువత మద్యం మత్తులో తప్పుదారి పడకుండా అవగాహన కల్పించడంపైనా పోలీసులు దృష్టి సారించారు. ఈ సందర్భంగా సిపి శంఖబత్ర బాగ్చి



మాట్లాడుతూ శాంతియుత వాతావరణాన్ని కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బహిరంగ మద్యం సేవించిన ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, భవిష్యత్తులోనూ ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజల రక్షణ, భద్రత కోసమే ఈ చర్యలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాజంలో శాంతి, భద్రతల పరిరక్షణకు పోలీస్--ప్రజల సమన్వయం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.

# నిరుపయోగ ఉన్న పోలీస్ సామగ్రికి బహిరంగ వేలం

**నేడు 17న ఆర్మ్‌డ్ రిజర్వ్ బ్యారెక్స్‌లో వేలం నిర్వహణ**



**విశాఖ క్రైం, జనవరి 16, మేజర్‌న్యూస్:** విశాఖ నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న పోలీస్ సామగ్రిని సద్వినియోగం చేయాలనే లక్ష్యంతో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సీపీ శంఖబత్రబాగ్చి తెలిపారు. నగర పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాల నుంచి సేకరించిన ఇనుము, అల్యూమినియం, చెక్క, ప్లాస్టిక్ తదితర నిరుపయోగ వస్తువులు మరియు వాటి భాగాలను ఈ వేలంలో ఉంచనున్నట్లు వెల్లడించారు. ఈ బహిరంగ వేలం తేదీ 17-01-2026 (శుక్రవారం) ఉదయం 10 గంటలకు, విశాఖపట్నం ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ బ్యారెక్స్‌లోని గ్రౌండ్లో పోలీస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన వ్యాపారులు, ఆసక్తి గల వ్యక్తులు ముందుగా అడిషనల్ డీసీపీ, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ బ్యారెక్స్ కార్యాలయాన్ని సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని నగర పోలీసు అధికారులు సూచించారు. పూర్తి పారదర్శకతతో నిబంధనల ప్రకారం వేలం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగంతో పాటు ఆదాయం సమకూర్చడమే లక్ష్యంగా నగర పోలీసులు చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

## కనుమ పర్వదినాన గోమాతకు ప్రత్యేక పూజలు

- శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో గో పూజా కార్యక్రమం
- గో సంరక్షణ, గో సేవ పట్ల భక్తుల కు విశేషంగా ఆకట్టుకుంది



**వన్ టౌన్, జనవరి 16, మేజర్‌న్యూస్:** కనుమ పండుగను పురస్కరించుకుని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం నందు గో పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయేలా చేసింది. భారతీయ సంస్కృతిలో గోమాతకు ఉన్న విశిష్ట స్థానాన్ని ప్రతిబింబించేలా వేద మంత్రోచ్చారణల మధ్య గోవులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించగా, పండుగ వాతావరణం భక్తుల్లో ఆనందోత్సాహాలను నింపింది. గోవులకు పండ్లు, ధాన్యాలు, గడ్డి తదితర ఆహార పదార్థాలను సమర్పించి భక్తులు పుణ్యఫలాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గో పూజ ప్రాముఖ్యతను వివరించారు. గోమాత సేవ చేయడం ద్వారా సకల దేవతల అనుగ్రహం లభిస్తుందని, సమాజంలో శాంతి, సమృద్ధి నెలకొంటుందని వారు తెలిపారు. కనుమ పండుగ గో సంరక్షణ, వ్యవసాయ సంప్రదాయాల గొప్పతనాన్ని చాటే పర్వదినమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కనుమ పండుగను భక్తిభావంతో జరుపుకున్నారు. గో సంరక్షణ, గో సేవ పట్ల అవగాహన పెంచేలా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# పద్మనాభం లో తప్పిన పెను ప్రమాదం..!

**పద్మనాభం, జనవరి 16, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం అనంతవరం లో చిన్నమ్మ పేరంటాలు తీర్ధం సందర్భంగా జరిగిన ఎడ్ల,గుర్రం పందాలలో విషాదం చోటు చేసుకుంది.సంక్రాంతి,కనుమ పండగల నేపథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు విజయనగరం జిల్లా నుంచి ఎడ్లు గుర్రపు పందాల పోటీలలో పాల్గొన్నారు.పల్లె సాంప్రదాయం లో సంక్రాంతి,కనుమ పండుగ



వేడుకల సందర్భంగా జరిగిన పెద్ద సంఖ్యలో మహిళలు, చిన్నారులు పోటీలను వీక్షించారు.మొదట గుర్రపు పందాలతో పోటీలు



ప్రారంభమయ్యాయి. 10 గుర్రాలు పోటీల్లో పాల్గొన్నాయి.వీటిలో 6 గుర్రాలు పందెంలో పాల్గొనగా అనంతరం ఏడవ గుర్రం పోటీ ప్రారంభంలోనే అదుపుతప్పి జనాల్లోకి దూసుకుపోయింది దీంతో స్వారీ చేస్తున్న సాధకుడు తో పాటు మరో వృద్దుడికి గాయాలయ్యాయి. మరికొన్ని గుర్రపు పందాలు ఉన్నప్పటికీ పోలీసులు సూచనలతో నిలుపుదల చేశారు. అనంతరం నిర్వాహకులు 12 ఎడ్ల బండ్ల యజమానులు పందాలకు నమోదు చేసుకున్నారు. ప్రారంభంలో ట్రైల్స్ (జాడలు చూసే క్రమం) లోనే ఓ ఎడ్ల బండి నడిపే బుల్



రైడర్ కింద పడిపోవడం తో ఎడ్ల బండి అదుపుతప్పి జనాల్లోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతోపాటు ముగ్గురు మహిళలకు గాయాలయ్యాయి. గాయాలైన పలువురికి పందెం పోటీల ఆవరణలో ముందస్తు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రధమ చికిత్స అందించారు. చందాక శ్రావణి (33),ఆళ్లబోని పైడమ్మ (49) లను చికిత్స నిమిత్తం విజయనగరం మహారాజా హాస్పిటల్ కు తరలించారు. వెంటనే పోలీసులు చుట్టూ ఉన్న జనం భద్రత దృష్ట్యా రెండు పోటీలు ను నిలుపుదల చేసారు. దీనితో నిర్వాహకులు, జనం నిరాశ కు గురయ్యారు.

# ప్రాణం తీసిన ఆవేశం..!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఇటీవల మైనర్లు ఆవేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు వరుసగా జరుగుతున్నాయి. తల్లిదండ్రులు చెప్పిన మాటలు, పెద్దవాళ్ళు చెప్పిన మంచి పట్టించుకోకుండా కోప్పడుతూ ఆవేశంలో తొందరపడి అనాలోచిత నిర్ణయం తీసుకుని ఆత్మహత్యలు చేసుకోవడం విచారకరం. తమ పిల్లల భవిష్యత్తుపై ఎంతో ఆలోచించి, వారికోసం కష్టపడుతున్న తల్లిదండ్రులు గురించి ఆలోచించకుండా ఇటువంటి నిర్ణయాలు తీసుకొని తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. విశాఖలో తాజాగా ఎటువంటి సంఘటన చోటుచేసుకుంది. సంక్రాంతి పండగ సందర్భంగా తనకు కొత్త చీర కొని ఇవ్వలేదని తల్లిదండ్రుల మీద అలిగిన ఓ మైనర్ బాలిక ఇంట్లో ఎవరు లేని సమయం చూసుకొని చీరకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మందం రవి ప్రసాద్, లక్ష్మి కుమారి లకు ఇద్దరు కుమార్తెలు పెద్ద అమ్మాయి ప్రవల్లిక (16), రెండో అమ్మాయి పల్లవి (14) లు ఉన్నారు.పెద్ద అమ్మాయి ఎన్ ఆర్ టి కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుంది.రెండో అమ్మాయి ఎస్.వి.ఎల్.టి స్కూలులో 8వ తరగతి చదువుతుంది.లక్ష్మి కుమారి తల్లిదండ్రులు ఎంవిపి కాలనీ ,సెక్టార్ -1 లో శ్రీ గణపతి నివాస్,హెచ్ ఐ జి -28, భవనంలో పదేళ్లుగా నివాసం ఉంటున్నారు. అదే భవనంలో ఆమె తల్లిదండ్రులు పనిచేస్తున్నారు.అయితే ఆమె తల్లిదండ్రులు పండుగ కోసం తమ సొంత ఊరు రణస్థలం వెళ్లడం జరిగింది.దీంతో లక్ష్మి కుమారి తన భర్త ,పిల్లలతో కలిసి తమ తల్లిదండ్రులు పనిచేస్తున్న భవనంలో వారు ఉంటున్న వాచ్మెన్ రూములో వెళ్లి ఉండటం జరిగింది.ఈనెల15న ఉదయం11 గంటల సమయంలోఆమె చిన్న కూతురు పల్లవి పండగ సందర్భంగా తాను చీర కట్టుకుంటానని కొత్త చీర ఇవ్వమని అడగడం జరిగింది.ఆ పక్క వీధిలో ఉంటున్న తమ ఇంటికి తన పెద్ద కూతురు ప్రవళికతో కలిసి లక్ష్మీ కుమారి గెలవడం జరిగింది. ఆ తర్వాత వాచ్మెన్ రూములో ఉన్న చిన్న కుమార్తె పల్లవి దగ్గరికి పెద్ద కుమార్తె రావడం జరిగింది. వాచ్మెన్ రూము తరపు దగ్గరగా వేసి ఉండడంతో ప్రవళిక తన చెల్లిని గట్టిగా పిలుస్తూ తలుపును ఎంత గట్టిగా కొట్టినా సరే తలుపు తీయక పోవడంతో అనుమానం వచ్చి కిటికీ లో నుంచి లోపలకు చూడడం జరిగింది.లోపల ఉయ్యాలకు కట్టిన చీరకు ఉరివేసుకుని లక్ష్మి కుమారి చిన్న కుమార్తె పల్లవి కొన ఊపిరితో ఊగిసలాడుతుంది.వెంటనే కంగారు పడిన ప్రవళిక తలుపును గట్టిగా ముందుకు తోసి, లోపలికి వెళ్లి చీరను కత్తితో కోసి పల్లవిని కిందికి దించింది.వెంటనే విషయం చుట్టుపక్కల వాళ్ళకి తెలియజేయడం జరిగింది. ఆ వెంటనే పల్లవిని స్థానిక హాస్పిటల్ కు తీసుకు వెళ్లారు.అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.విషయం తెలుసు కున్న తల్లి లక్ష్మి కుమారి, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమ య్యారు.అయితే తన కుమార్తె ఆత్మహత్య చేసుకోవడం గల కారణాలు మరేవి లేవని, పండుగకు కొత్త చీర కొని ఇవ్వలేదనే కోపంతో, ఆవేశంలో తను ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె స్థానిక ఎంపీ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.దీంతో పోలీసులు కేసు నమోదు నమోదు చేయడం జరిగింది.

# అనందపురంలో యువకుడు బరితెగింపు..!

**విజయనగరం లో నిందితుడును పట్టుకొని అరెస్ట్..**

**అనందపురం, జనవరి 16, మేజర్‌న్యూస్:** తాను ప్రేమించిన అమ్మాయి మరొకరితో వివాహం చేసుకోవడంతో అది భరించలేని ప్రియుడు ఆమె భర్తకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడటం జరిగింది.అంతటితో ఆగకుండా ఆమె భర్త బైక్ పెట్రోల్ పోసి తగలబెట్టాడు. దీంతోఆందోళన చెందిన భార్యాభర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న స్థానిక పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.పద్మనాభం మండలం రెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన జలగడుగుల మహేష్ (26) అదే ప్రాంతంలో ఉంటున్న ఓ యువతని ప్రేమించాడు.వీరి మధ్య ఆరేళ్లుగా వన్ సైడ్ ప్రేమ కొనసాగునట్లు తెలుస్తోంది.పెళ్లి చేసుకోవాలని నిత్యం వేదించినట్లు తెలుస్తుంది.అయితే ఆ యువతి కుటుంబ సభ్యులు ఆనందపురంలో ఉంటున్న దగ్గర బంధువుకి గత ఏడాది నవంబర్లో ఇచ్చి పెళ్లి చేశారు. తాను ప్రేమించిన అమ్మాయికి పెళ్లి అయిందన్న విషయం తెలుసుకున్న నిందితుడు అది తట్టుకోలేకపోయాడు.ఆ భార్యాభర్తలను విడదీయాలని ఆలోచించాడు. అనుకున్నదే తడవుగా ఆ యువతి భర్త కు ఫోన్ చేసి బెదిరించేవాడు. ఆమెను విడిచి పెట్టాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేస్తూ భయపెట్ట సాగేవాడు. విషయం తెలుసుకున్న ఆ యువతి చాలా ఆందోళనకు గురైంది.భర్త ఆమె ఓదారుస్తూ ధైర్యం చెప్పాడు. స్థానిక పోలీసులకు నిందితుడు పై అనేకసార్లు ఫిర్యాదు చేశారు.అయిన అనందపురం పోలీసులు పట్టించుకోకపోవడం తో నేడు తీవ్ర ఇబ్బందులకు గురైరు. ఎట్టకేలకు గురువారం మరోసారి ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు కోసం వెతక సాగారు.అప్పటికే నిందితుడు ఎవరికి దొరకకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అదే కొన్ని రోజుల వరకు నిందితుడు నుంచి ఎటువంటి ఫోన్ కాల్స్ రాకపోవడంతో హమ్మయ్యా అంటూ భార్య భర్తలు ఊపిరి పీల్చుకున్నారు.అయితే అజ్ఞాతంలో ఉన్న నిందితుడు మళ్లీ తెరపైకి వచ్చాడు.ఇంటి ముందు పార్క్ చేసిన తన ద్విచక్ర వాహనాన్ని రాత్రి సమయంలో నిందితుడు పెట్రోల్ పోసి తగలపెట్టాడు.దీంతో భార్యాభర్తలకు మరింత భయం పట్టుకుంది.మళ్లీ పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయం చెప్పారు.అయితే ఈ విషయం సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి దృష్టిలోకి వెళ్లడంతో ఈ కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన ఆదేశించడం జరిగింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఎట్టకేలకు అతడిని విజయనగరం వెంకటేశ్వర థియేటర్ దగ్గర అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.అనందపురం పోలీసులు తీరుపై మొదటి నుండి విమర్శలు కు వేదికగా నిలుస్తోంది.కేసుల విషయంలో సరైన దృష్టి పెట్టకపోవడం, సీపీ సైతం ఆదేశాలు ఇచ్చిన బేఖాతర్ చేయడం ఇక్కడ అధికారులకు ఆనవాయితీగా వస్తోంది.ఇప్పటికైనా పోలీసు కమిషనర్ ఇక్కడ అధికారుల తీరుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికంగా ప్రజలు కోరుతున్నారు.

# శ్రీవారికి పట్టు వస్త్రాల సమర్పణ



**సాగర్ నగర్, జనవరి 16, మేజర్‌న్యూస్:** రుషికొండలోని మహాలక్ష్మి గోదాదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వారాంతపు పూజలు వైభవంగా జరిగాయి. ముం దుగా శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించేందుకు శేష వస్త్రాన్ని, అభిషేక సామాగ్రిని ప్రదక్షణగా మంగళవాయిద్యాల నడుమ తీసుకువెళ్లారు. స్వామికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జగన్మోహనాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాల వేడుకలు



**ఆనందపురం, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలం లో నీ తర్లవాడ పంచాయతీలో సంక్రాంతి సందర్భంగా సందర్భం గా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నాయకులు చేతులు మీదుగా బహుమతులు అందించారు. అనంతరం పేదలకు నిత్య అవసర సరుకులు తో పాటు నగదు పంపిణీ చేశారు. వేడుకలను ఉద్దేశించి సర్పంచ్ బి ఆర్ బి నాయుడు మాట్లాడుతూ పండుగ అయినా పంచాయతీ కి సంబందించిన ఏ కార్యక్రమం శుభ కార్యాలు అయినా పార్టీలకు అతీతంగా అంతా కలిసి ఐక్యమత్యం తో జరుపుకోవడం ఊరి కట్టుబాట్లు కు ఓ ఆదర్శవంతంగా మనమంతా నిలవడం చాలా సంతోషంగా ఉంది అని,ఊరు బాగుంటేనే మనం బాగుంటాము అనే నినాదంతో మనమంతా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు - ఆనందపురం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు - పంచాయతీ నాయకులు - బంక్ రాజు - జనసేన జిల్లా సెక్రటరీ మజ్జి శ్రీను- కోరాడ అధినారాయణ- మాజీ ఉపసర్పంచ్ బాలి వెంకటరాజు- సన్నీ బాబు- మజ్జి సన్యాసిరావు -తట్రాజు అప్పలరాజుమాస్టర్ -కొరడా క్రిస్టారావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బొజ్జన్న కొండ తీర్ధంలో పాల్గొన్న రామ్కీ

**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలంలో గల శంకరం గ్రామంలో పురాతన బౌద్ధ క్షేత్రం, చారిత్రిక ముఖ్యమైన రాతితో చెక్కబడిన గుహలు మరియు స్థూపాలకు ప్రసిద్ధి గాంచిన బొజ్జన్నకొండ తీర్ధానికి ముఖ్యఅతిథిలుగా అనకాపల్లి



జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ, మాజీ శాసనసభ్యులు ఏపీయూఎఫ్ఐ డిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పతంగుల పోటీలను జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ గాలిపటాల పోటీలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. వీటితోపాటు వివిధ సంస్కృతి కార్యక్రమాలు కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.అనంతరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఏపీయూఎఫ్ఐ డిసిచైర్మన్ శ్రీపీలా గోవింద సత్యనారాయణ తో కలిసి పతంగుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామ్కి మాట్లాడుతూ మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తీర్థానికి వచ్చే ప్రజల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయించారని, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన బొండా లక్ష్మీనారాయణ మరియు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.




# మెరకముడిదాం లో భారీ హౌసింగ్ స్కామ్ ?




➡ మెరకముడిదాం అధికారుల నిలువెత్తు నిర్వాకం ➡ కోట్లలో ప్రభుత్వ ధనానికి చిల్లుపడే ప్రమాదం ➡ కనికట్టు చేస్తున్న గృహనిర్మాణ యంత్రాంగం ➡ ఖాళీ స్థలాల్లో జియో ట్యాగింగుతో సర్కారుకు మోసం ➡ 600 మేర అనర్హులకు పాత ఇళ్ళ మంజూరుకు తాపత్రయం.! ➡ ఏ.ఐ యాప్ నెపం తో అర్హుల దరఖాస్తులను తిరస్కరిస్తున్న వైనం.!

**మెరకముడిదాం, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలంలో ఒళ్ళు గగుర్పాటు కలిగించే స్థాయిలో భారీ హౌసింగ్ కుంభకోణానికి రంగం సిద్ధమైందని ఇల్లు రాని అర్హత గల లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయల బడా స్కామ్ కు స్కెచ్ రెడీ అయినట్లు ఇళ్లకు జియో టాగింగ్ చేసిన విధానంను బట్టి అర్థం అవుతోందన్న ఆరోపణలూ వస్తున్నాయి. ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్నట్టుగా కనికట్టు చేయడంలో పేరుమోసిన మాయలోళ్లును సైతం ఇక్కడి హౌసింగ్ అధికారుల లీలలు, విన్యాసాల ముందు బలాదూర్ అనిపించే స్థాయిలో నడిచిన, నడుస్తున్న ఈ అవినీతి బాగోతం సామాన్య జనాన్ని నిర్ఘాంతపరుస్తోంది. తాము ఏంచేసినా అడిగే వారు లేరన్నట్టుగా చెలరేగిపోతున్న హౌసింగ్ అధికారుల బరితెగింపు తనం విస్తుపరుస్తోంది. నోరులేని టెక్నాలజీపై నెపాన్ని నెట్టి తమ నిర్వాకాన్ని ప్రశ్నించేవారి నోళ్లు మూయించాలనుకునే తెంపరితనం విస్మయపరుస్తోంది. ఈ వ్యవహారంపై నిగ్గుతేల్చాలని బాధిత లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. "ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం" కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మండలంలో సుమారు1500 మంది అర్జీ పెట్టుకున్నారన్న సమాచారం మేరకు, అందులో సుమారు 1050 మందిని ఏ.ఐ యాప్ ద్వారా అర్హులుగా గుర్తించి మిగిలిన 450 మందిని అనర్హులుగా తేల్చినట్లు తెలుస్తోంది. నిజానికి, పేరుగొప్ప అధికారులు రిజెక్ట్ చేసిన ఆ 450 మంది అర్జీదారుల్లో అనేకులు అర్హులే ఉన్నారు. కానీ ఘనత వహించిన యంత్రాంగం మాత్రం నోరు లేని ఏ.ఐ యాప్ అనగా ఆర్టిఫిసల్ ఇంటెలిజెన్స్ యాప్ "మనుషులు చేసే పనిని తానంతట తాను చేయడమే ఈ యాప్ పని". ఈ యాప్ ను అడ్డం పెట్టుకొని అర్హులైన వారిని అనర్హులుగా తేల్చేసారని విమర్శలున్నాయి. పోనీ, మిగిలిన 1050 మంది అర్హులేనా అంటే అందులో సగం మంది కూడా ఉండరు కనిష్టంగా 600 మందివరకు పక్కా బోగస్ అని సాక్ష్యాధారాలు ఎలుగెత్తి చాటుతున్నాయి. ఇదేదో గాలిని పోగేసి చెబుతున్న గాలిమాట కాదు. క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిన పదహారణాల పచ్చినిజం. "మేజర్ న్యూసు కు అందిన సమాచారాన్ని విశ్లేషించగా తేలిన నిఖార్సయిన నమ్మలేని కఠోర సత్యం ఇది. అధికారులు సృష్టించిన ఈ బోగస్ లబ్దిదారుల్లో అనేకులు గత పదేళ్ల వ్యవధిలో ఏదో ఒక స్కీం ద్వారా పక్కా ఇళు పొందినవారే. అంతెందుకు! నిన్నగాక మొన్న వైసీపీ ప్రభుత్వ హయాంలో కూడా ఇళ్ళు మంజూరైన వారూ ఉన్నారని బోగట్టా! మరి, వారు అర్హులెలా అయ్యారు అని ఎవరైనా అడిగితే ఏ. ఐ ఆధారిత యాప్ అలా చూపిస్తోందట. అలా ఎలా చూపుతుందని ప్రశ్నిస్తే అదంతే అంటూ ఏమాత్రం బెరుకు లేకుండా అధికారుల బుకాయిస్తున్నారు. మొత్తంగా చూస్తే అంతా అబ్రకదబ్ర, మాయా మశ్చీంద్ర! అంటూ అనర్హులకు ఇళ్ళు మంజూరయ్యేలా చూడడంలో ఏమాత్రం జంకూగొంకు లేకుండా అధికారులు సాగిస్తున్న అక్రమాల లీలలు ఇన్నీ, అన్నీ కావు. తాము ఎంపిక చేసుకున్న బోగస్ లబ్ధిదారుల తరపున ఖాళీ స్థలానికి జియో ట్యాగింగ్ చేసి, ఆతర్వాత ఎప్పుడో కట్టుకున్న ఇంటిని కొత్తగా కట్టుకున్న ఇళ్లుగా చూపించేసి బిల్లు పాస్ అయ్యే బాధ్యతను భుజానికెత్తుకొన్నట్టు బహిరంగంగా వినిపిస్తున్న మాట. వీరి బరితెగింపు వెనుక కారణం స్వామి కార్యమా? స్వకార్యమా? లేక రెండూనా? మండలంలో ఎక్కడ చూసినా, ఏ నోట విన్నా ఇదే హాట్ టాపిక్ గా ఉంది. అధికారులు కనుక వీటికి ఆమోదముద్ర వేసినట్లయితే కనక దాదాపు ఈ 600 బోగస్ ఇళ్లకు బిల్లు మంజూరు జరిగితే, ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల మేర చిల్లుపడడం ఖాయంగా కనిపిస్తోంది. ఇది జిల్లాలోనే అతిపెద్ద కుంభకోణంగా పరువుమోస్తుంది.

అసలు, హౌసింగ్ అధికారులు అర్హులైన 450 మంది విషయంలో వ్యవహరిస్తున్న తీరుకూడా అంతుబట్టడంలేదు. కనీస పరిశీలన లేకుండా వారిని అధికారులు అనర్హులుగా ఎలా తేలుస్తున్నారు? ఎందుకింత కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు? దీని వెనుక ఎవరి ఆదేశాలు, ఒత్తిళ్లు ఉన్నాయా? ఖాళీ స్థలాలకు జియో ట్యాగింగ్ చేస్తూ, పాత ఇళ్లకు, పురాతన గృహాలకు, ఎప్పుడో కట్టిన ఆవాసాలకు ఇప్పుడు కొత్తగా మంజూరు చూపిస్తూ పథకంతో ఆడుకుంటున్న అధికారులు. అర్హులకు ఎందుకు మొండిచేయి చూపుతున్నారనేది మిస్టరీగా మారింది. ఇక్కడ గతంలో చోటు చేసుకున్న చేదు అనుభవాలనుంచి అధికారులు గుణపాఠం నేర్చుకున్నట్టులేదు. తాజా కుంభకోణానికి అడ్డుకట్ట పడకపోతే, ఈసారి స్థానిక ఉద్యోగులతోపాటు వీరి పుణ్యమాని ఉన్నతాధికారులు కూడా బలయ్యే ప్రమాదం పొంచి ఉందని చెప్పడం అతిశయోక్తి కాదేమో. తప్పు అని తెలిసినా, పట్టుబడితే తప్పించుకోలేమని తెలిసినా, ఎవరి కళ్ళలో ఆనందం చూడడం కోసం ఉద్యోగాన్ని పణంగా పెట్టిమరీ ఇంత నిర్భయంగా నిబంధనలకు నిలువు పాతర వేస్తున్నారన్నది ఉద్యోగవర్గాల్లో సమాధానం దొరకని ప్రశ్నగా మారుతోంది. సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే ఇక్కడి విషయమై దృష్టి సారించాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. ఏమాత్రం తాత్సారం చేసినా, నిర్లక్ష్యం వహించినా ఈ బాగోతంపై సాక్ష్యాధారాలతో జిల్లా అధికారులు కు ఫిర్యాదు చేసేందుకు కొందరు పౌరులు సన్నద్ధవుతున్నట్టు "మేజర్ న్యూసు కు అందిన అత్యంత విశ్వసనీయ సమాచారం బట్టి స్పష్టమవుతోంది. మరిన్ని నిజాలు రాబట్టేందుకు సమాచార హక్కు చట్టం ద్వారా ఇన్ఫర్మేషన్ అడిగేందుకు సమాయత్తమవుతున్నట్లు తెలియ వచ్చింది.

## ఎన్టీఆర్ విగ్రహంపై దాడి దురదృష్టకరం

– ఎమ్మెల్యే కోళ్ల సంఘటన స్థలాన్ని సందర్శించిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్



**లక్కవరపుకోట, జనవరి 16, మేజర్‌న్యూస్:** మాజీ సీఎం నందమూరి తారక రామారావు విగ్రహాన్ని అర్ధరాత్రి ధ్వంసం చేయడం దుర్మార్గమని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి అన్నారు మండలంలోని, సీతారాంపురం గ్రామంలో గల స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి ధ్వంసం చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మండల పోలీస్ అధికారులను సంబంధిత ఘటనా స్థలానికి వెళ్లాలని ఆదేశించారు...ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ గ ఘటనా స్థలాన్ని సందర్శించి, విగ్రహ ధ్వంసంపై విచారణ చేపట్టాలని పోలీస్ సిబ్బందిని కోరారు ఈ సందర్భంగా, ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు విగ్రహంపై జరిగిన దాడిని దురదృష్టకరమని, ఈ ఘటనకు సంబంధించిన గుర్తుతెలియని వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను రాం ప్రసాద్ కోరారు. సంఘటనకు సంబంధించి విచారణ చేసి, నేరస్థులను త్వరగా పట్టుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు, సీఐ అప్పలనాయుడు, ఎస్సై సుదర్శన్, అక్కిరెడ్డి రమణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ నిర్మాణం ఆపేవరకు మాపోరాటం ఆగదు



**గుర్ల, జనవరి 16, మేజర్‌న్యూస్:** స్టీల్ ప్లాంట్ నిర్మాణం ఆగే వరకు మా పోరాటం ఆపమని వల్లపురం, దమరసింగి గ్రామస్తులు గురువారం రాత్రి గ్రామాల్లో నినాదాలు తీశారు. పండగ వేల అందరూ అన్ని గ్రామాల్లో సంక్రాంతి జరుపుకుంటే ఆ గ్రామస్తులు మాత్రం స్టీల్ ప్లాంట్ కు వ్యతిరేకంగా గ్రామ పుర వీధుల్లో నినాదాలు తీస్తూ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తుల పెద్దలు మాట్లాడుతూ కలిసి పోరాడితే తప్పనిసరిగా తమ భూములు కాపాడు కొంటామని తెలిపారు. భూమిని నమ్ముకున్న మనకు ఈ స్టీల్ ప్లాంట్ వద్దని భూములు నమ్ముకున్న బ్రతుకుతున్న మాకు అన్యాయం చేయొద్దని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో యువత గ్రామ పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు.




# సంగమేశ్వర జాతరకు పోటెత్తిన జనం

- గుహలో సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు
- జాతరలో పాల్గొన్న యాత్రికులు
- వేలల్లో పాల్గొన్న భక్తజనం



**ఆమదాలవలస, జనవరి 16, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస గ్రామం సమీపంలో శ్రీ సంగమేశ్వర దేవాలయం వద్ద నిర్వహించిన జాతరకు వేలల్లో భక్తులు పాల్గొన్నారు. పండగ సందర్భంగా సంక్రాంతి, కనుమ రెండు రోజులపాటు గురు, శుక్రవారాల్లో నిర్వహించిన ఈ జాతరకు జిల్లా నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి ప్రజానీకం వచ్చి జాతరలో పాల్గొన్నారు. సంగమేశ్వర కొండపై గుహలో ఉన్న సంగమేశ్వర స్వామిని దర్శించుకుని, కొండ దిగువ భాగంలో నిర్వహించిన జాతరలో చిన్న, పెద్ద అంతా ఆనందంగా గడిపారు. జాతరలో ఏర్పాటుచేసిన జెయింట్ వీల్, వీల్ చైర్, రకరకాల ఆటలను అందరూ ఆడి ఆనందంగా గడిపారు. ప్రతి ఏడాది నిర్వహించే ఈ జాతరకు ఈ ఏడాది కూడా అధిక సంఖ్యలో ప్రజలు రావడంతో జాతర నిర్వహించే ప్రాంతం అంతా యాత్రికులతో కిక్కిరిసిపోయింది. జాతరలో చిన్నారులు, పెద్దలు పాల్గొని వారికి కావాల్సిన ఆట వస్తువులు, తినుబండారాలను కొనుగోలు చేశారు. ఈ జాతరకు జిల్లాలో ఉన్న ప్రజానీకం తోపాటు, ఇతర జిల్లాల్లో ఉద్యోగరీత్యా ఉన్న ఉద్యోగులు, వలస కూలీలు, బంధువులు అధిక సంఖ్యలో తరలి రావడంతో జాతర అంత సందడి వాతావరణం నెలకొంది. ఈ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సత్యనారాయణ, ఎస్సై బాలరాజు బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు ఆలయ కమిటీ సభ్యులు జాతరకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో విజయవంతంగా జరిగింది.

## లొద్దలపేటలో సందడిగా సంక్రాంతి సంబరాలు

**ఆమదాలవలస, జనవరి 16, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం



లొద్దలపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలను సందడిగా జరుగుతున్నాయి. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా గురువారం గ్రామంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను నిర్వాహకులు అందజేశారు. అంతకు ముందు రోజు బుధవారం మహిళలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. వీరఘట్టాపు సూర్యనారాయణ సుబ్బమ్మ జ్ఞాపకార్థం గ్రామంలోని 45 మంది పేదలకు వస్త్రాలను వారి కుమారుడు జానకిరామారావు-రేణు దంపతుల సౌజన్యంతో పంపిణీ చేశారు. గ్రామంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి జ్ఞాపికలు, దుశ్శాలువలతో సత్కరించారు. గీతా చైతన్య బాల పురస్కారం పల్లె ధర్మ సేవా పురస్కారం, ఆధ్యాత్మిక సేవా పురస్కారం, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ సేవా పురస్కారాలను ప్రదానం చేశారు.పిల్లలకు డ్యాన్స్ పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు.భరతనాట్య-కూచిపూడి నృత్య కళాకారిణి చిరంజీవి సనపల స్నేహాంజలి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఆమెను లొద్దలపేట గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ సత్యభామగా ప్రసిద్ధి గాంచిన వర్ధమాన నటి గురుగుబెల్లి దివ్య పాల్గొని ప్రేక్షకులను అలరించారు. గ్రామంలో సంక్రాంతి సంబరాలు జరపడంతో సందడి వాతావరణం నెలకొంది. చిన్నారులు, పెద్దలు, ఉద్యోగులు అందరూ ఆనందంగా గడుపుతున్నారు.

# కోట్లలో వస్త్ర వ్యాపారం...!

- కళ్ళు మూసుకున్న అధికారి యంత్రాంగం
- టిక్కెట్ల రేటు పేరుతో థియేటర్ల దోపిడీ !

**నరసన్నపేట, జనవరి 16, మేజర్‌న్యూస్:** పండగ సామాన్యులకు తీపి గుర్తుగా మారుతుంది అనేది ఒకప్పటి మాట, నేడు ధరలమాటున అతిపెద్ద దోపిడీతో సామాన్యుడి నడ్డి విరుస్తున్న వ్యాపార సంస్థలు, వస్త్ర వ్యాపారం కోట్లలో జరిగింది. ధరల దోపిడీ, అధికారుల భాగస్వామ్యం సామాన్యుని పిప్పి చేసింది. ఫిక్స్ రేట్ల పేరిట ఇష్ట రాజ్యముగా రేట్లు నమోదు చేసి దొరికిన కాడికి దోచుకున్నారు. దీనికి జిఎస్టి అధికారుల సహకారం వ్యాపారులకు పుష్కలంగా అందింది. పండగ మాములు పేరుతో అందినంత తీసుకుని, వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు.



### థియేటర్ల దోపిడి...

పెద్ద హీరోల సినిమాల పేరుతో అధిక రేట్లకు టికెట్స్ విక్రయిస్తూ, నాసిరకమైన తినుబండారాలు అమ్ముతూ అందిన కాడికి దోపిడీ చేశారు. కనీస పరిశుభ్రత పాటించక, మరుగుదొడ్లు, థియేటర్లో పరిశుభ్రత, కనీస సౌకర్యాలు కల్పించకపోయినా అధికారులు అటువైపు చూడరు. వారికి అందవలసినవి అందుతూనే ఉన్నాయి. ఆన్లైన్ టికెట్లు పేరుతో ఆఫ్లైన్ అమ్మకాలు అధిక మొత్తంలో కానిచ్చారు. టికెట్ల విక్రయాలు బ్లాక్లో జరిగినవే అధికమని సామాన్యుల నోట వినిపిస్తున్న మాట. క్యాంటీన్లో దొరికే ఐటమ్స్ నాణ్యత నాసిరకం, భారీ రేటు సామాన్యుడి జేబుకి చిల్లు పెడుతున్న రేట్లు! సరిగ్గా కాల్చని పాప్ కార్న్, వాటర్, కూల్ డ్రింక్స్ రేట్ల అధికం. పండగ వేళ సామాన్యుల జేబుకు చిల్లు పెడుతూ జేబులు నింపుకుంటున్న ఓ థియేటర్ యాజమాన్యాలు. సామాన్య ప్రజలకు పండగ దండగనే మారింది.

# యువతను మంచి మార్గంలో నడిపించడంలో పంచాయతీలే కీలకం

- పలు ప్రారంభ కార్యక్రమాల్లో ఎంపీ కలిశెట్టి. ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్

**రణస్థలం, జనవరి 16, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో భోగి సంక్రాంతి కనుమ పండగ తో పాటు యువత సంబరాలు క్రీడా క్రికెట్ పోటీలతో ఆకాశానికి హద్దులు లేని ఆనందంతో యువత క్రీడల్లో పాలుపంచు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడుకుర్తి ఈశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలకు వన్నె తెచ్చే విధంగా యువత క్రీడల్లో పాలుపంచు కోవడం అభినందనీయమని అన్నారు. మరియు శివాలయం నుంచి ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్ వరకు సి సి రోడ్డు ప్రారంభం మరియు బస్ స్టాప్ ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. క్రీడలలో నగరపాలెం ఫస్ట్ ప్రైజ్ రణస్థలం సెకండ్ ప్రైజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు, పిసిని జగన్నాథం నాయుడు, కలిశెట్టి సూర్యనారాయణ, వి ఎన్ పురం సర్పంచ రామారావు మరియు రణస్థలం మాజీ సర్పంచ్ మాదాసు రమణయ్య, ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ, వాళ్లే రమణ, కరిమజ్జి మల్లేష్, రిటైరుడు ఎం ఈ ఓ పిన్నింటి సూర్యనారాయణ, అప్పలనాయుడు, కెల్ల లక్ష్మి నాయుడు, కెల్ల హేమంత్, గుడిపా టి ప్రదీప్, ఏ ఎం సి డైరెక్టర్ కెల్ల



అప్పలనాయుడు,యూట్యూబ్ రమణ, గొర్ల హరి, కెల్ల మాలెచ్చి, బుడుమూరు దుర్గారావు, పిన్నింటి సత్య రావు, కరిమజ్జి కాశి, పిన్నింటి రామారావు కరిమజ్జిఅప్పలనాయుడు లంక రమణ లంక రామారావు వార్డ్ నెంబర్ లక్ష్మీనారాయణ రౌతు రమణ వాసు గొర్ల భద్రయ్య కురుమ నాయుడు కరిమజ్జి గోవింద్ సాయి గౌరీ అప్పారావు సీతారాం, సురేషు, ప్రేమ్, పంపు రెడ్డి అప్పలనాయుడు, పిన్నింటి రమణ, గోవిందు, అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాలుపంచుకున్నారు.

# పొరసెల్లి అభివృద్ధి ప్రదాత డబ్బీరు కిషోర్..

- బస్సు షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే..
- వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు..
- ఆహ్వానించిన ఎమ్మెల్యే..

**నరసన్నపేట, జనవరి 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం పొరసెల్లి గ్రామ అభివృద్ధి ప్రధాత డబ్బీరు కిషోర్ చంద్ పట్నాయిక్ , సర్పంచ్ డబ్బీరు కిరణ్ చంద్ పట్నాయిక్ , ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, ప్రత్యేక అతిధిగా నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కేటాయించిన ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. చిల్డ్రన్స్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నుండి మాజీ సర్పంచ్ బైరి రామారావు, వారి అనుచర గణంతో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



**కండువా కప్పుకున్న వాళ్ళు..** 1. బైరి శ్రీనివాసరావు, 2. బైరి పొట్టన్న, 3. గంగు అప్పారావు, 4. కపిరి లక్ష్మణరావు, 5. గొద్దు అప్పలసూరి, 6. బుంగ మొఖలింగం, 7. యడ్ల మల్లేశ్వరరావు, 8. చింతు రామలక్ష్మి, 9. పైన భాస్కర రావు, 10. పైన భద్రయ్య, 11. ఇల్లిపిల్లి రామారావు, 12. బైరి అప్పన్న, 13. గంగు రవి, 14. డొంకనా అప్పారావు, ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు గంగు చలపతిరావు, ఉప సర్పంచ్ గొండు మధు పాల్గొన్నారు.

# గంజాయి రవాణాపై ఉక్కుపాదం...

- డాగ్ స్క్వాడ్‌తో నగరమంతా తనిఖీలు
- జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్న పోలీసులు




**విశాఖ క్రైం, జనవరి 16, మేజర్‌న్యూస్:** నగరాన్ని మత్తు పదార్థాల ముప్పు నుంచి పూర్తిగా విముక్తం చేయాలనే సంకల్పంతో విశాఖపట్నం సిటీ పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు డాగ్ స్క్వాడ్ సహాయంతో విస్తృత స్థాయి ప్రత్యేక తనిఖీలు అధికారులు చేపట్టారు. ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్లు, కోరియర్ కార్యాలయాలు, పార్సిల్ కేంద్రాలు సహా నగరంలోని కీలక ప్రాంతాల్లో పోలీసులు అనుమానాస్పద వ్యక్తులు, లగేజ్ బ్యాగులు, సరుకు పార్సిళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి రవాణాకు నగరాన్ని ట్రాన్సిట్ మార్గంగా ఉపయోగించుకునే అక్రమ శక్తుల ప్రయత్నాలను






ప్రారంభ దశలోనే అడ్డుకునేలా ఈ తనిఖీలు చేపట్టారు. డాగ్ స్క్వాడ్ సిబ్బంది చురుకైన సహకారంతో ప్రతి అనుమానాస్పద కదలికపై నిశిత నిఘా పెట్టారు. రైళ్లు, బస్సుల ద్వారా గంజాయి తరలింపును నిరోధించడమే కాకుండా, కోరియర్ మార్గంలో జరిగే అక్రమ రవాణాపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. నగరమంతా పోలీసులు 24 గంటల పర్యవేక్షణతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. జీరో టాలరెన్స్ విధానం అమలు మత్తుపదార్థాల విషయంలో ఎలాంటి రాజీ లేదని పోలీసులు స్పష్టం చేశారు. గంజాయి విక్రయం, రవాణా, నిల్వలపై "జీరో టాలరెన్సు విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### యువత భవిష్యత్తు – ప్రజల భద్రతే లక్ష్యం

మత్తుపదార్థాల వల్ల యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లకుండా కాపాడటమే ఈ ప్రత్యేక చర్యల ప్రధాన లక్ష్యమని సీపీ శంఖబ్రత్రబాగ్చి పేర్కొన్నారు. ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సివిల్-మిలిటరీ సమన్వయానికి కీలక ముందడుగు...

- హైదరాబాద్‌లో ఘనంగా సివిల్ మిలిటరీ లైజాన్ కాన్ఫరెన్స్
- జాతీయ భద్రత, అభివృద్ధికి 'వన్ నేషన్ అప్రోచ్‌కు బలం






**విశాఖ సిటీ, జనవరి 16, మేజర్‌న్యూస్:** దేశ భద్రత, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సివిల్–మిలిటరీ సమన్వయాన్ని మరింత పటిష్టం చేసే దిశగా భారత సైన్యం కీలక ముందడుగు వేసింది. తెలంగాణ..ఆంధ్ర సబ్ ఏరియా (టాస) హెడ్‌క్వార్టర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో సివిల్ మిలిటరీ లైజాన్ కాన్ఫరెన్స్ (సీఎంఎల్సి) ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం ద్వారా సైన్యం––రాష్ట్ర ప్రభుత్వం మధ్య సహకారం, పరస్పర అవగాహన మరింత బలోపేతం అయింది. సదస్సుకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ద ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ సంయుక్తంగా నాయకత్వం వహించగా, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సివిల్––మిలిటరీ సమన్వయం జాతీయ భద్రతకు మూలస్తంభమని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత అవసరమని సూచించారు. ఈ సమావేశంలో సైన్యం ఉన్నతాధికారులతో పాటు విద్య, రెవెన్యూ, రాష్ట్ర ఎక్సైజ్, ఇంధనం, సామాజిక న్యాయం ద సాధికారత, పట్టణాభివృద్ధి, రవాణా, ఆర్థిక శాఖ, హోం, లా అండ్ ఆర్డర్, సైనిక్ వెల్ఫేర్, పునరావాసం, సాధారణ పరిపాలన తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. భద్రత, భూ సమస్యలు, పరిపాలనా సవాళ్లు, సైనికులు మరియు మాజీ సైనికుల సంక్షేమం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. మాజీ సైనికులకు సంబంధించిన సమస్యలు, రక్షణ భూములపై అక్రమ ఆక్రమణలు వంటి అంశాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ అంశాలపై సమన్వయంతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సివిల్––మిలిటరీ సంస్థల మధ్య అవగాహనను పెంపొందించడమే కాకుండా, జాతీయ భద్రత, సమగ్ర అభివృద్ధికి ఈ సమావేశం బలమైన పునాదిగా నిలిచిందని అధికారులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించేందుకు రెండు పక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. 'వన్ నేషన్ అప్రోచ్‌తో దేశ ప్రయోజనాల సాధనకు ఈ కాన్ఫరెన్స్ దోహదపడుతుందని స్పష్టం చేశారు.

# పద్మనాభంలో అదిరిపోయిన సంక్రాంతి సంబరాలు

- కృష్ణాపురం, అనంతవరం, మద్ది లో అదిరిపోయిన సంబరాలు
- ఆహ్లాదకర వాతావరణం లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు
- ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పోలీసులు గస్తీ



**పద్మనాభం, జనవరి 16, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో సంక్రాంతి సంబరాలు అదిరిపోయేలా నిర్వహించారు. ఆహ్లాదకర వాతావరణం లో గ్రామస్తులంతా ఏకమై సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా కృష్ణాపురం అనంతపురం మద్ది గ్రామాలలో సంక్రాంతి సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. యువత, ఉద్యోగస్తులు, నాయకుల ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. కృష్ణాపురం, మద్ది గ్రామాలలో భారీ సెట్టింగ్ లు వేసి, భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులు కూడా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా తెలుగు భాషను, తెలుగు సాంప్రదాయాలను ప్రజలు నిర్లక్ష్యం చేస్తున్న తరుణంలో, తెలుగు భాషా, సాంప్రదాయాల విశిష్టతను తెలియజేసేలా సాంప్రదాయక వస్త్రధారణతో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. సంక్రాంతి రోజు కోలాటం నిర్వహించి, చిన్న పెద్ద తేడా లేకుండా బయట ప్రాంతాలలో నుండి గ్రామాలకు పండుగ కోసం వచ్చిన వారంతా కలిసి ఎంత ఉత్సాహంతో పండుగను జరుపుకున్నారు. సంక్రాంతి సంబరాలు భాగంగా పండగ మూడు రోజులు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతవరం గ్రామంలో కనుమ పండుగ రోజు గుర్రం,ఎడ్ల పందాలను నిర్వహించారు. పద్మనాభం మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పోలీసులు 24 గంటలు గస్తి నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ పక్కా ప్రణాళికతో అన్ని గ్రామాలలో గస్తీ నిర్వహించారు.



# బొజ్జన్న కొండ రోడ్డులో చీకట్లకు చెక్

- ఎమ్మెల్యే కొణతాల చొరవతో విద్యుత్ లైట్లు ఏర్పాటు
- నిశిరాత్రిలో కూడా పట్టపగలు వలే విద్యుత్ వెలుగులు
- తుమ్మపాల ఏలేరు కాలువ నుండి శంకరం వరకు ఏర్పాటు

**అనకాపల్లి, జనవరి 16, మేజర్‌న్యూస్:** జిల్లా మణిహారంగా చెప్పుకునే శంకరం గ్రామంలోని బొజ్జన్నకొండ రోడ్డుకు ఎట్టకేలకు మంచిరోజులు వచ్చాయి. ప్రతి సంవత్సరం కనుమ పండుగ రోజు శంకరం గ్రామంలోని బొజ్జన్న కొండవద్ద భారీ తీర్థ కార్యక్రమం జరుగుతుంది. ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా తీర్థం నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని మన ప్రియతమ నాయకులు మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఒక వారం రోజులు క్రితమే స్థానిక పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్ సిబ్బందితో, పోలీసు సిబ్బందితో, జీవీఎంసీ సిబ్బందితో, వైద్య సిబ్బందితో, ఫైర్ సిబ్బందితో, గజ ఈతగాళ్లు అందరితో బొజ్జన్న కొండ వద్ద మాట్లాడి తుమ్మపాల ఏలూరు కాలువ నుండి శంకరం గ్రామం వరకు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని, వృద్ధులకి వీల్ చైర్లు ఏర్పాటు చేయమని పంచాయతీ సిబ్బందికి, విద్యుత్ సిబ్బందికి, వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోమని చెప్పారు. ఈ మేరకు



ఎంపీడీఓ ఆశాజ్యోతి సూచనలు మేరకు స్థానిక విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సంయుక్తంగా బొజ్జన్నకొండ రోడ్డుకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అనంతరం కనుమ పండుగ రోజు తీర్థానికి హాజరైన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఏర్పాటులను నిశితంగా పరిశీలించి పోలీస్ సిబ్బంది వారికి, పంచాయతీరాజ్ సిబ్బంది, వైద్య సిబ్బంది వారికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. మొత్తానికి ఈ ఏడాది తీర్థం పుణ్యమా అని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు బొజ్జన్నకొండ రోడ్డ నిశిరాత్రిలో సైతం పట్టపగలు వలే విద్యుత్ వెలుగులతో అందంగా ముస్తాబు అయ్యిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




## నర్సీపట్నం మెయిన్ రోడ్డుకు విద్యుత్ వెలుగులు

**-రూ. 30 లక్షల వ్యయంతో దీపాల ఏర్పాటు -**

**ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ సీఎం రమేష్**



**నర్సీపట్నం, జనవరి 16, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పట్టణ ప్రధాన రహదారికి కొత్త శోభ సంతరించుకుంది. సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను సంక్రాంతి పర్వదినం సందర్భంగా శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ గారు కలిసి స్విచ్ ఆన్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. పట్టణంలోని సరస్వతి ప్రెస్ జంక్షన్ నుండి ఆర్డీఓ (=ఞా) కార్యాలయం వరకు ఈ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ దీపాల వెలుగులతో నర్సీపట్నం ప్రధాన రహదారి ఎంతో సుందరంగా కనిపిస్తోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు కావాల్సిన నిధులను ఎంపీ సీఎం రమేష్ సమకూర్చినట్లు స్పీకర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్-ఛార్జ్ రాజాన సూర్యచంద్ర, కౌన్సిలర్ చింతకాయల రాజేష్, అలాగే తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు. ప్రధాన రహదారి వెలిగిపోవడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు మల్ల కాళీశ్వరరావు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**మునగపాక, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలం లో నాగులపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమ పండుగ సందర్భంగా మల్ల కాళేశ్వరరావు స్వగృహం నందు మల్ల రామనాయుడు గొఋ్బారు రాములు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్ల అప్పలనాయుడు గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్ల కాళీశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 250 పేద ప్రజలకు తుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. మల్ల కాళీశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి సమయంలో కొత్త దుస్తులు ధరించాలని ఉద్దేశంతో పేదలకు దుప్పట్లు చీరలు గత 9 సంవత్సరాలు నుండి ఆనవాయితీ కొనసాగుతుంది. అదే విధంగా హిందూ ధర్మ పరిరక్షణ కోసం పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నాము అని చెప్పడం జరిగినది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్ల ఆదినారాయణమూర్తి , ఉమామహేశ్వరరావు , గోపాల్ రావు , దివాకర్ , అప్పలనాయుడు , శ్రీను, పెంటకోట గరిబ్ నాయుడు, ఆడారి రాహుల్ మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అణుకు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం...

**: హోంమంత్రి అనిత - సంక్రాంతి వేడుకల్లో గిరిజనులతో కుటుంబ సమేతంగా పాల్గొన్న మంత్రి - మంత్రి పై అణుకు వాసులు ప్రేమాభిమానాలు**





**నక్కపల్లి/కోటవురట్ల, జనవరి 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం గొట్టివాడ శివారు మారుమూల గిరిజన గ్రామమైన అణుకులో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రికి సంప్రదాయ పద్ధతుల్లో ఘన స్వాగతం పలికారు. అణుకులోని పరిదేశమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి అనిత, అనంతరం సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా గిరిజనులతో కలిసి కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్నారు. గిరిజనులతో ఎంతో ఆత్మీయంగా మమేకమై పండుగ ఆనందాన్ని పంచుకున్నారు."అనితమ్మ మా గుండె", "అనితమ్మ మా గ్రామానికి రావడం మాకు పెద్ద పండుగ" అంటూ అణుకు వాసులు మంత్రిపై తమ ప్రేమాభిమానాలను చూపించారు. గతంలో రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ప్రాణాలు కోల్పోయామని పేర్కొంటూ, రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన మంత్రి అనిత, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్నారులతో ముచ్చటించి, వారికి పుస్తకాలు పంపిణీ చేయగా, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. మంత్రి స్వయంగా భోజనాలు వడ్డించి, గిరిజనులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కుమారుడు నిఖిల్, కుమార్తె రేష్మిత శ్రీ కూడా పాల్గొన్నారు. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీ షర్ట్స్ ను మంత్రి కుమారుడు నిఖిల్ అందజేశారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి బహుకరించారు. అణుకు చిన్నారుల డ్యాన్స్ కార్యక్రమాన్ని మంత్రి అభినందించగా, యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ మీతో కలిసి ప్రశాంతంగా పండుగ చేసుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చానని, మీ అందరితో కలిసి పండుగ జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. అణుకు గ్రామానికి ఏం కావాలో అన్నీ చేస్తానని చెప్పారు. రోడ్డు మంజూరు ఆర్డర్ కాపీతోనే వచ్చానన్నారు. మీ పిల్లలు చక్కగా చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. 2014 నుంచి 2019 వరకు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అణుకు గ్రామంలో రేషన్ డిపో, త్వరలో సెల్ టవర్ నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో ఇంటర్, డిగ్రీ వరకు చదువుకున్న 20 మంది పిల్లలు ఉన్నారని, అందులో ఇద్దరు బాలికలు డిగ్రీ చదవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా అణుకులో ప్రతి ఇంటికి ఒక బాత్‌రూమ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు.

# పోలీసులకు చిక్కిన గంజాయి నిందితుడు

**- ఢిల్లీలో చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు - నాలుగేళ్లుగా పోలీసుల కళ్లు గప్పి తిరుగుతున్నా వెంటాడిన డిపార్ట్మెంట్**

**- నాతవరం పోలీసులూ గుడ్ జాబ్ - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**




**అనకాపల్లి (నాతవరం), జనవరి 16, మేజర్‌న్యూస్:** గంజాయి కేసుల్లో నిందితులు ఎక్కడ దాక్కున్నా చట్టం నుండి తప్పించుకోలేరని నాతవరం పోలీసులు నిరూపించారు. గత నాలుగేళ్లుగా పోలీసుల కళ్లు గప్పి తిరుగుతున్న ఒక కీలక నిందితుడిని నాతవరం పోలీసులు అత్యంత చాకచక్యంగా ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు. నాతవరం పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో నమోదైన క్రైమ్ నంబర్ 123/22 (ఎన్డీపీఎస్ యాక్టు) కేసులో పశ్చిమ ఢిల్లీకి చెందిన రోహిత్ కుమార్ (39) తండ్రి ప్రీతమ్ సింగ్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. కేసు నమోదైనప్పటి నుండి ఇతను పరారీలో ఉన్నాడు. ఇతనిపై కోర్టు ఎన్బీడబ్ల్యూ( నాన్ బెయిలబుల్ వారెంట్) కూడా జారీ చేసింది. జిల్లా పోలీస్ ఎస్పీ తుహిన్ సిన్హా వారి ఆదేశాల మేరకు నాతవరం ఎస్సై వై.తారకేశ్వరరావు తన సిబ్బందితో కలిసి ప్రత్యేక నిఘా పెట్టారు. నిందితుడు ఢిల్లీలో ఉన్నట్లు పక్కా సమాచారం అందడంతో, అక్కడికి చేరుకున్న పోలీస్ బృందం నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని, నాతవరం పోలీస్ స్టేషన్‌కు తీసుకుని వచ్చి శుక్రవారం రిమాండ్ కు తరలించారు. క్లిష్టమైన ఈ కేసులో నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై తారకేశ్వరరావు పి.సి టి.సన్యాసిరావులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపుతామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. గంజాయి కేసుల్లో నిందితులు ఎక్కడున్నా తప్పించుకునే అవకాశం లేదు. అక్రమ గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా చేసేవారు, సేవించేవారు "తస్మత్ జాగ్రత్త" అని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## కట్టుబోలు గ్రామంలో లిబాల సన్యాసమ్మ పేరంటాలమ్మ తీర్థం ఘనంగా నిర్వహణ



**అచ్చుతాపురం, జనవరి 16, మేజర్‌న్యూస్:** కట్టుబోలు గ్రామంలో నిర్వహించిన లిబాల సన్యాసమ్మ పేరంటాలమ్మ తీర్థానికి ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్ పి టి సి ధూళి నాగరాజు, మాజీ ఏం పి పి కన్నం తిరుపతిరావు, సూపర్ సర్పంచ్ బాబురావు, మాజీ సర్పంచ్ డబ్బిరు కైలాసపతిరావుతో పాటు గ్రామానికి చెందిన నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి తీర్థం సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో వాతావరణం నెలకొనగా, గ్రామస్తులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# తోటపల్లి కుడి కాలువలో పడి యువకుడు మృతి

**– ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ వెల్లడి – కేసు నమోదు చేసిన ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్**



గరుగుబిల్లి, జనవరి 16, మేజర్ న్యూస్:బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు తోటపల్లి పాత కుడి కాలువలో పడి మృతి చెందిన సంఘ టన చోటు చేసుకుంది.ఇందుకు సంబంధించి స్థానిక ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ అందించిన సమాచారం ప్రకారం ఒడిస్సా రాష్ట్రం రాయగడ జిల్లా గుణుపూర్ బ్లాక్ పరిధిలోని హారిక సూర్యం(33) మండల పరిధి లోని సుంకి పంచాయతీ పరిధిలోని ఐటీడీఏ పార్కు ఎదురుగా ఉన్న ఇటుక బట్టీలో పనిచేస్తున్న తన చెల్లెలు మరియు కుటుంబ సభ్యు లను చూసేందుకు సంక్రాంతి పండుగ సందర్భంగా రావడం జరిగిందన్నా రు.అయితే గురువారం సాయంకా లం బహిర్భూమికి వెళ్లిన సూర్యం ప్రమాదవశాత్తు తోటపల్లి పాత కుడి కాలువలో పడి ఈత రాని కారణంగా చనిపోవడం జరిగిందన్నారు.పాత కుడి కాలువలో శుక్రవారం ఉదయం మృతదేహం లభ్యమయ్యిందన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నామన్నారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహమును పార్వతీ పురం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.మృతుడు సూర్యం కాకినాడ సమీపంలోని వెలగాం గ్రామంలో ఇటుక బట్టీలో పని చేసు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.




# రావుపల్లిలో ముగిసిన మేలుకొలుపు కార్యక్రమం

**– సూర్యనారాయణశర్మ, సర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలోకార్యక్రమం – గ్రామంలో ప్రతీ సంవత్సరం మేలుకొలుపు కార్యక్రమం – సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు**



గరుగుబిల్లి, జనవరి16, మేజర్ న్యూస్:మండలపరిధిలోని రావుపల్లి గ్రామంలో ధనుర్మాసం సందర్భంగా నెలరోజులు పాటు నిర్వహించిన "మేలుకొ లుపు"కార్యక్రమం సంక్రాం తి పండుగతో ముగిసింది.ఈమేరకు శ్రీఉమారామలింగేశ్వర స్వామిభజన మండలి ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్యక్రమం జరిగింది.మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా ఆయా వీధు లలో భజనకీర్తనలు పాడుకుంటూ మేలుకొలుపు కార్యక్రమమును నిర్వహించారు.అదే విధంగా మేలు కొలుపు కార్యక్రమంలో భాగంగా భక్తులు అందజేసే విరాళాలను గ్రామంలోని శ్రీఉమారామలింగేశ్వర స్వామి ఆలయముతో పాటు గ్రామం లోని రామాలయాల అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని శ్రీఉమారామలింగేశ్వర స్వామిభజన మండలి సభ్యులు బంకుపల్లి సూర్య నారాయణశర్మ,బొంతాడ మహేశ్వర రావు(మహేష్), చింతాడ తవిటాచా రి,చింతాడ రుద్రకోటేశ్వరరావు, కుసిరెడ్డి రమేష్, తదితరులు తదితరులు తెలిపారు.1993నుంచి ధనుర్మాసం నెలరోజులు మేలు కొలుపు కార్యక్రమంను నిర్వహిం చడశీ జరుగుతుందని బంకుపల్లి సూర్యనారాయశర్మ, సర్పంచ్ బొంతాడ మహేష్ లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ గుల్ల రామ్ నరేష్, డాక్టర్ జి సంతోషికుమారి, పళ్లెం తేజ, గుంట్రెడ్డి వెంకటనాయు డు,శంకర్రావు తదితరులు పాల్గొన్నా రు.

# వాయిద్య కళాకారుడు సింహాచలంకు ఘన సన్మానం

**– సన్మానించిన సర్పంచ్ బొంతాడ మహేష్, సూర్యనారాయణశర్మలు – శాలువ కప్పి సత్కరించిన సర్పంచ్ బొంతాడ మహేష్ భజన బృందం సభ్యులచే సన్మాన కార్యక్రమం**



**గరుగుబిల్లి, జనవరి 16, మేజర్న్యూస్:** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో గ్రామానికి చెందిన వాయిద్య కళాకారుడు సంగాపు సింహాచలంకు శుక్రవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు(మహేష్)తో పాటు శ్రీఉమారామలింగేశ్వర స్వామి భజన మండలి గురువు అయినటువంటి బంకుపల్లి సూర్యనారాయణశర్మలు ఘనంగా సన్మానించారు.ధనుర్మా సము సందర్భముగా నెలగంట ప్రారంభం నుండి సంక్రాంతి వరకు నెలరోజులు గ్రామంలో మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించి న నగర సంకీర్తన కార్యక్రమంలో సంగాపు సింహాచలం వాయిద్య సహ కారమును అందించిన నేపద్యంలో సర్పంచ్ బొంతాడ మహేష్,సూర్య నారాయణశర్మలు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్ర మంలో భజన బృందం సభ్యులు చింతాడ తవిటాచారి,చింతాడ రుద్రకోటేశ్వరరావు, పళ్లెం తేజ గుంట్రెడ్డి వెంకటనాయుడు,శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ "డొంకాడ"కు ఘన సన్మానం

**– కుదమలో డొంకాడ రామకృష్ణ దంపతులకు పౌర సన్మానం – సన్మాన గ్రహీత రామక్రిష్ణను వేదిక వద్దకు తీసుకువెళ్లిన గ్రామస్తులు**



గరుగుబిల్లి, జనవరి 16, మేజర్ న్యూస్:ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, మంగమ్మ దంపతులను సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ స్తులు పెద్ద ఎత్తున సత్కరించారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా బాధ్య తలు స్వీకరించిన డొంకాడ రామ కృష్ణ,మంగమ్మ దంపతులను గ్రామ స్తులు ఘనంగా సన్మానించారు. తొలుత సన్మాన గ్రహీత మరియు ఉమ్మడి విజయనగరం జిల్లా సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, మంగమ్మ దంపతులను గ్రామస్తులు, యువత కోలాహలంగా తరలివెళ్లి వేదిక వద్దకు సన్మాన గ్రహీతను తీసుకు వచ్చారు.అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, మంగమ్మ దంపతులను గ్రామస్తులు పుష్పగుచ్ఛాలను అందజేసిన అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతిని ధిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డొంకాడ రామకృష్ణ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం కురుపాం నియోజ కవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, మాజీ మంత్రి వర్యులు శత్రుచర్ల విజయరామరాజు సిఫార్సు మేరకు డొంకాడ రామకృష్ణను ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా డొంకాడ రామకృష్ణ ను నియమించారు.పార్టీకి అందించి న సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా డొంకాడ రామకృష్ణను నియమించిన శుభ సందర్భమును పురస్కరించు కుని స్వగ్రామం కుదమ పంచాయతీ ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మరి యు గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ మాట్లాడుతూ తనపై ఇంత అభిమానం చూపిన గ్రామ ప్రజలకు, యువతకు రుణపడి ఉంటానని, ఈపదవి నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు.గ్రంథాల య సంస్థ చైర్మన్ గా తన పేరును సిఫార్సు చేసిన ప్రభుత్వ విప్ మరి యు శాసనసభ్యులు తోయక జగదీశ్వరి,తన గురువు అయినటు వంటి మాజీ మంత్రి వర్యులు శత్రుచర్ల విజయరామరాజుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ నఖచిత్ర కళాకారులు పల్ల పరిశీనాయుడు మాస్టారు, టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, సర్పంచ్ గిరి, ఎంపిటిసి బుజ్జి, వైస్ ప్రెసిడెంట్ విచిత్ర, గ్రామ పంచాయతీ పెద్దలు, ప్రజలు, యువ త, మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన రామ్మోహనరావు మాస్టారు

**– సంక్రాంతి రోజున ప్రతి ఏటా పేదలకు వస్త్రాలు పంపిణీ – ఆధ్యాత్మికవేత్త కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు**



**గరుగుబిల్లి, జనవరి 16, మేజర్న్యూస్:** సంక్రాంతి పండుగ సంద ర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహన రావు మాస్టారు పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతీ సంవత్సరం బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు నిరుపేదలకు, వృద్ధులకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేస్తు న్నారు.దుప్పట్లు పంపిణీ కార్యక్రమం అనంతరం ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహ నరావు మాస్టారు మాట్లాడుతూ మన తెలుగు సంస్కృతి సంప్రదా యాల ప్రతీక అయిన సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్స రం నిరుపేదలకు వస్త్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా శీతాకాలంలో వృద్ధులకు దుప్పట్లు, సంక్రాంతి పండుగ సమ యంలో పేదలకు వస్త్రాలు,పంపిణీ చేయ డంలో తనకు ఎంతో సంతృ ప్తిని ఇస్తుందని కంచుమోజు రామ్మో హనరావు మాస్టారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో పలువురు భాగవతోత్తములు పాల్గొన్నారు.

## రామగిరి శ్రీ రాములవారి తీర్ధని కి హాజరైన కర్రి సాయికృష్ణ, భీమరశెట్టి శ్రీను



**మునగపాక, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలం,లో రామగిరి గ్రామంలో ఎన్నో వందల ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ రాములవారి ఆలయంలో కనుమ పండుగ సందర్భంగా నిర్వహించిన శ్రీ రాములవారి తీర్ధ మహొత్సవానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు హాజరై భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ రాములవారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన, దర్శనానంతరం స్వామివారి కటాక్షంతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతియుత జీవితాన్ని గడపాలని స్వామివారిని ప్రార్ధించారు.రామగిరి గ్రామంలో తరతరాలుగా కొనసాగుతున్న ఈ తీర్ధ మహొత్సవం గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆధ్యాత్మిక విలువలకు ప్రతీకగా నిలుస్తోందని కర్రి సాయికృష్ణ పేర్కొన్నారు. భీమరశెట్టి శ్రీను మాట్లాడుతూ కనుమ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ మహొత్సవం భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చీములాపల్లి పారి పుల్లమ్మ తల్లి జిల్లా స్థాయి టోర్నమెంట్‌ను అనకాపల్లి టీము కైవసం చేసుకుంది



**అచ్యుతాపురం, జనవరి 16, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం, చీమలాపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా యువత ఆధ్వర్యంలో శ్రీ పారిపిల్లిమ్మ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ జనవరి 2 తేదీన నుండి14 వ తేదీ వరకు 66 గ్రామాల నుండి 66 టీమ్ లు పాల్గొనడం జరిగింది. బుధవారం ఫైనల్ మ్యాచ్ లు ఆడగా టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ టీమ్-20,000/-, ద్వితీయ బహుమతి కొక్కిరాపల్లి టీమ్-15000/-, తృతీయ బహుమతి చీమలాపల్లి టీమ్ -10,000/- గెలుపొందడం జరిగింది. అంతే కాకుండా మహిళలకు ముగ్గులు పోటీలు, పిల్లలకు షూట్ గేమ్స్,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అని టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రాల శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, గ్రామ సర్పంచ్ సియ్యద్రి బుజ్జి , ఉప సర్పంచ్ గుర్రాల వరహాలమ్మ , జుఇ సర్పంచ్ మామిడి శివ అప్పారావు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, ఎంపీటీసీ నగిరెడ్డి నాగేశ్వరరావు, పెయ్యిల గిరి, జనపాల నూకరాజు, పారిపల్లి శేషు, పెయ్యిల శ్రీను, వార్డ్ మెంబర్స్ లంక అప్పలరాజు, మామిడి వరహాలరావు, నగిరెడ్డి ఆదిలక్ష్మి, ధర్మరెడ్డి నూకరాజు , ఆర్గనైజర్స్ మామిడి వంశీ, పారిపిల్లి శ్రీను, గుర్రాల శ్రీను, పెయ్యిల మోహన్, పెయ్యిల శేఖర్, బొడ్డపు రమేష్, సుంకర వెంకటేష్, పాల్గొని బహుమతులు అందజేశారు.

## ఆవుల అలంకరణ, ఆరోగ్యం పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**మునగపాక, జనవరి 16, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో తొలిసారిగా ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలంలో ఏర్పాటు చేసిన ఆవుల అలంకరణ ఆరోగ్యకరమైన ఆవుల పోటీలను స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ,విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతుల కుటుంబాలతో పశువులకు ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంటుంది పశువులను ఆరోగ్యంగా ఆనందంగా పెంచినట్లయితే రైతు కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు.ప్రతి ఒక్కరూ పశువులను ఆప్యాయంగా పెంచాలని అన్నారు అనంతరం100కు పైగా పోటీలకు వచ్చిన ఆవులను పరిశీలించారు .అనంతరం పోటీల్లందు గెలిచిన గోమాతల రైతులకు ఎమ్మెల్యే నగదు బహుమతులు అందించారు. మొదటి బహుమతి కపిల గోవు(ఆర్యన్) ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ 50000,రెండో స్థానం పెంటకోట సూర్యనారాయణ సత్యనారాయణ 30000 మూడో స్థానం మారిశెట్టి శ్రీను హరిపాలెం 20000,నాలుగవ స్థానం బొడ్డేడ వెంకన్న15000, ఐదో స్థానం10000 ఆడారి వెంకటేష్ , కన్సిలేషన్ బహుమతులు సాయి కుమార్, ఆడారి గణేష్, ఉల్లూరి శ్రీను లకు ఒక్కొక్కరికి 5000నగదు బహుమతులు అందించారు.ఎమ్మెల్యే తన కపిల గోవుకు వచ్చిన 50 వేల రూపాయలను మునగపాక రైతు సంఘానికి విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, పెంటకోట విజయ్, టెక్కలి పరుశురాం, కోరుకొండ ప్రసాద్,కొయలాడ దశావతారం, సూరిశెట్టి శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## కోదండ సీతారాముడు నూతన కార్యవర్గం

**మునగపాక, జనవరి 16, మేజర్‌న్యూస్ :** మండలలో గవర్ల అనకాపల్లి గ్రామం లో అనేక దశాబ్దాల క్రితం గౌరీగిరి పై వెలిసిన శ్రీశ్రీశ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయం లో నూతన పాలక వర్గం శుక్రవారం ఎన్నుకున్నారు ముక్కోటి ఏకాదశి పర్వదినం నాడు జరిగిన వేడుకలు గాని . అలాగే పునరనిర్మాణం జరిగి ఇప్పటివరకూ ప్రతీ సంవత్సరం జరుపుకునే వేడుకల్లా గానే 22వ వార్షికోత్సవాన్ని గణం గా నిర్వహించడం జరిగింది.. కొత్తకార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు, దేవస్థానం శాశ్వత సభ్యులు. కాండ్రేగుల సూర్యనారాయణ. షేక్ ఇస్మాయిల్. బొడ్డెడ ముసిలి నాయుడు. బొడ్డెడ రాము. దాడి నాగేశరావు. వెలగ సత్తిబాబు పోలమరశెట్టి సుధాకర్. కాండ్రేగుల శేషు ఆళ్ల వెంకటేష్ దాడి అప్పారావు పోలమరాశెట్టి అప్పారావు బొడ్డేడ గణేష్ పొలమరశెట్టి శ్రీకాంత్,బొడ్డేడ శ్రీను, పెంటకోట వినోద్ తదితర పెద్దలు పాల్గోవడం జరిగింది. నూతన కార్యవర్గం అధ్యక్షులు రాపేటి పరమేశ్వరరావు వైస్ చైర్మన్ దాడి శ్రీను కోశాధికారి పొలమరశెట్టి నరేంద్ర కుమార్ సెక్రెటరీ పొలమరశెట్టి సుధాకర్ సలహాదారులు : దాడి అప్పారావు, ఆళ్ల వెంకటేష్. గార్లను ఎంపిక చేసుకోవడం జరిగింది.

## సంక్రాంతి సందర్భంగా దుస్తులు పంపిణీ



**మునగపాక, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ మందిరంలో గత 16 సంవత్సరాలుగా దిమ్మల అచ్చియమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు సర్పంచ్ దిమ్మల అప్పారావు,నూకరాజు,135 మందికి దుస్తులు పంపిణీ చేశారు, అలాగే మునగపాక సంతబయిల వేగి పరదేశి నాయుడు,వేగి లక్ష్మణరావు, వేగి రమణబాబు, వేగి సుభాష్ వారి ఆర్థిక సహాయంతో సుమారు 400 దుప్పట్ల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వేగి రామకృష్ణ, వేగి నూకేష్, వేగి రాము తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా ఎస్ఎస్ఆర్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ లో లక్కీడ్రా విజేతలకు బహుమతులు అందజేత



**అచ్యుతాపురం, జనవరి 16, మేజర్‌న్యూస్:** ఎస్ ఎస్ ఆర్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ లక్కీ డ్రా నిర్వహించన షోరూం అధినేత డొప్ప అప్పలరాజు ఆహ్వానం మేరకు ప్రథమ బహుమతి భీమిని దివాన్ నాయుడు చేతుల మీదుగా (సూర్య కాంప్లెక్స్ అధినేత) ఎలక్ట్రికల్ స్కూటీ (ముద్దాడ భార్గవి, శ్రీకాకుళం) ఇవ్వడం జరిగింది. ద్వితీయ బహుమతి పారుపల్లి వెంకటరావు (ఎంపీటీసీ రాజకోడూరు) వారి చేతుల మీదుగా 40 ఇంచెస్ ఎల్ఈడి టీవీ(ఏ.తునారెడ్డి, నరేంద్రపురం) అందజేయడం జరిగింది. తృతీయ బహుమతి పుర్రె రవిచంద్ర యాదవ్ ( టిడిపి యువ నాయకులు ) మోసయ్యాపేట వారి చేతుల మీదుగాస్మార్ట్ ఫోన్ (శెట్టి అజయ్ కుమార్, దుప్పుతురు) అందజేయడం జరిగింది. షోరూమ్ అధినేత డొప్ప అప్పలరాజు గారు మా కస్టమర్లు దేవుళ్లకు మాకు ఎల్లవేళలా ఇలాగే మాకు సహాయ సహకారాలు అందిస్తూ మా వ్యాపార అభివృద్ధికి సహకరిస్తారని ఆశిస్తూ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఇందులో ఎస్ ఎస్ ఆర్ స్టాఫ్ , ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వంద మిలియన్ డాలర్ల ఏఐ రెడీ సార్వభౌమ క్లౌడ్ పెట్టుబడికి జేఎల్ఎల్‌ను సలహాదారుగా నియమించిన భారత్ క్లౌడ్

**విశాఖపట్నం, జనవరి 16, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని ప్రధాన నగరాలు, ఎంపిక చేసిన అంతర్జాతీయ ప్రదేశాలలో ఏఐ – రెడీ సావరిన్ క్లౌడ్ మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని సులభతరం చేయడానికి జేఎల్ఎల్‌ని సలహా భాగస్వామిగా భారత్‌క్లౌడ్ నియమించింది. బోర్డు ఆమోదాలు, ఫైనాన్సింగ్ ఏర్పాట్లు, నియంత్రణ అనుమతులు, ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు లోబడి, రాబోయే ఐదేళ్లలో 100 మిలియన్ల డాలర్ల వరకు పెట్టుబడి పెట్టాలని భారత్‌క్లౌడ్ యోచిస్తోంది. ఈ ఏర్పాటులో భాగంగా జెఎల్ఎల్ ప్రత్యేక సలహా భాగస్వామిగా వ్యవహరిస్తుంది. కోలొకేషన్ సైట్ గుర్తింపు, డిజైన్ కన్సల్టెన్సీ, పోర్ట్ ఫోలియో ఆప్టిమైజేషన్‌లో భారత్‌క్లౌడ్‌కు మద్దతు ఇస్తుంది. ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, దిల్లీ ఎన్సీఆర్, కోల్‌కతా, పుణె వంటి నగరాల్లో వైజాగ్, అహ్మదాబాద్, జైపుర్, కోయంబత్తూర్, కొచ్చి, చండీగఢ్, భోపాల్‌తో సహా ద్వితీయ, తృతీయ శ్రేణి ప్రాంతాల్లో ప్రపంచ స్థాయి ఎడ్జ్ క్లౌడ్ మౌలిక సదుపాయాలను అందించాలని ఈ కంపెనీలు కలిసి లక్ష్యంగా పెట్టుకున్నాయి. డిజిటల్ గవర్నెన్స్, ప్రైవేట్ రంగ సహకారాన్ని ప్రారంభించడానికి భారతదేశం తన 5జి, ఐఓటీ, ఏఐ –రెడీ క్లౌడ్ మౌలిక సదుపా యాలను వేగవంతం చేస్తున్నందున, భారత్‌క్లౌడ్ గణనీయమైన పురోగతిని సాధిస్తోంది. ప్రముఖ గ్లోబల్ ఇంటర్‌కనెక్షన్ ప్లాట్ ఫామ్ అయిన ణజు–జ×శ ఇండియాతో తన మునుపటి భాగస్వామ్యాన్ని నిర్మించుకుంటూ, భారత్‌క్లౌడ్ ఇప్పుడు క్లౌడ్ సెంటర్ అభివృద్ధి కోసం జేఎల్ఎల్ తో తన అనుబంధాన్ని బలోపేతం చేస్తోంది. ఈ సహకారం, పటిష్ఠరీతిలో పంపిణీ చేయబడిన క్లౌడ్ పర్యావరణ వ్యవస్థను స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎంటర్‌ప్రైజ్ ఎడ్జ్ కంప్యూటింగ్ కోసం ఏఐ, ఐఓటీ, 5జి టెక్నాలజీల సజావైన ఏకీకరణను అనుమతించే కీలకమైన ఆర్కెస్ట్రేటర్‌గా భారత్‌క్లౌడ్ ను ఉంచుతుంది.

## అరసవల్లి శోభాయాత్ర 23కు మార్పు..

**శ్రీకాకుళం, జనవరి 16, మేజర్‌న్యూస్:** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థాన రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 19న జరగాల్సిన 'శోభాయాత్ర'ను 23వ తేదీకి మారుస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది ఈ వేడుకలను తొలిరోజే



శోభాయాత్రతో అత్యంత వైభవంగా ప్రారంభించామని, అయితే మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ మృతితో జిల్లాలో సంతాప పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ సారి మార్పు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 23వ తేదీ మధ్యాహ్నం నుంచి శోభాయాత్రను నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ లతో సంప్రదింపులు జరిపిన అనంతరం, అరసవల్లికి చెందిన దివంగత నేతకు గౌరవ నివాళిగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో తొలి మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాలను కూడా చాలా వరకు తగ్గించామని, అయితే భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## జనతా వారధి కార్యక్రమానికి బిజెపి ప్రాధాన్యం



**కొత్తూరు, జనవరి 16, మేజర్‌న్యూస్:** జిల్లాలో జనతా వారధి కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజల్లోనికి వెళ్ళేటట్లు చర్యలు చేపట్టింది . ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత కల్పిస్తూ ఆ పార్టీ ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజల పిర్యాదులను ప్రతి సోమవారం ప్రజా పిర్యాదుల వేదిక లో సంబంధిత అధికారులకు అంద జేస్తున్నారు.అయితే ప్రతీ వారం జిల్లాలో ఏ మండలం ఏ గ్రామం నుండి ఏ సమస్యలు పిర్యాదులు వచ్చాయి, అధికారులు ఎన్ని పరిష్కారం చేశారన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్రం లో నమోదు చేస్తున్నారు. ఈ విధంగా భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకత్వం చేపట్టడం వలన గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కోసం బిజెపి నాయకులను ఆశ్రయించే అవకాశలు ఉంటాయని ఆ పార్టీ భావిస్తోంది. ఈ జనతా వారధి కార్యక్రమం మండల పార్టీ నాయకత్వం విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం చేసి ముందుకు సాగేటట్లు జిల్లా నాయకత్వం చర్యలు చేపట్టింది.జిల్లా అధ్యక్షులు సిరిపురం నేతృత్వం లో చేపట్టిన కార్యక్రమంలో రెండు వారాల్లో ముప్పై పిర్యాదులు అధికారుల అందాయి. జనతా వారధి కార్యక్రమంలో వచ్చిన పిర్యాదులు తక్షణం పరిష్కరించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు కు జిల్లా కలెక్టర్ వ్రాతపూర్వకం తెలియ జేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్య క్రమం విజయవంతమైతే ఈ త్రోవలోనే బిజెపి మరో కార్యక్రమం "మన ఊరు –మనజెండా" అమలు చేసేందుకు బీజేపి సిద్ధంగా ఉంది. పార్టీ కార్యక్రమాలు మలు చేయడం లో రాష్ట్రం లో శ్రీకాకుళం ప్రధమ స్థానం లో ఉందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. సిరిపురం జిల్లా పగ్గాలు చేపట్టిన తర్వాత భారతీయ జనతా పార్టీ చాప క్రింద నీరులా విస్తరిస్తుందన్న విషయం నగ్న సత్యం.

## మెళియాపుట్టిలో అలరించిన జానపద నృత్యాలు



**మెళియాపుట్టి, జనవరి 16, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టిలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమ రోజు గిరిజన సంప్రదాయ నృత్యాలు అలరించాయి. కీలుగుర్రం, కుందేలు, కోతుల వేషధారణతో నృత్యాలు చేస్తూ అలరించారు. డప్పు, మేళతాళం, సన్నాయి తదితర వాయిద్యా పరికరాల శబ్దానికి లయబద్ధంగా గిరిజనులు ఆడారు. శుక్రవారం మెళియాపుట్టిలో కళాకారులు ప్రదర్శించిన జానపద నృత్యాన్ని గ్రామస్థులు ఆనందంగా తిలకించారు. పూర్వీకుల ఆచారం కనుమరుగవ్వకుండా ప్రత్యేక రోజుల్లో కనబరిచి సందడి చేశారు. కొండ ప్రాంతంలో నివసించే గిరిజనులు పల్లపు ప్రాంతాలలో గ్రామాలలో గిరిజన నృత్యాలు ప్రదర్శించి ప్రజలు ఇచ్చిన కానుకలు బియ్యము చీరలు డబ్బులు స్వీకరిస్తారు. సేకరించిన బియ్యము తదితర వస్తువులు కొండ దేవతకు ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులందరూ వంటలు చేసుకుని సమిష్టిగా భోజనాలు చేస్తారు.

## ఘనముగా కాశీ విశ్వేశ్వర వార్షికోత్సవం



**జలుమూరు, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలంలోని కరవంజి గ్రామంలో 6వ కాశీ విశ్వేశ్వర వార్షికోత్సవము ఘనముగా జరిపారు.ఈ కార్యక్రమం 14 -1 -2026 నుండి 16-1-26 వరకు వార్షికోత్సవ కార్యక్రమాలు మూడు రోజులు జరిపారు. మొదటి రోజున స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కరవంజి గ్రామస్తుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదములను స్వీకరించారు రెండవ రోజు జిల్లా స్థాయిలో వాలీబాల్ టోర్నమెంటు ప్రథమ స్థానం వీరఘట్టం వారికి 15000 నగదు బహుమతిని బొడ్డేపల్లి సత్యనారాయణ మాస్టర్ జ్ఞాపకార్థం రాంబాబు ఇచ్చారు. ద్వితీయ స్థానం భీమవరం చెందిన ఎస్వీఆర్ కాలేజ్ వారికి 8000 రూపాయల నగదును,తృతీయ స్థానం పర్లాం- మాకికవలస టీం వారికి 5000 నగదును, నాలుగవ స్థానం కరవంజి వారు గెలుపొందారు. ఈ బహుమతి ప్రధానమును మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ధర్మాన కృష్ణ దాసు,పోలాకి జడ్పిటిసి ధర్మాన కృష్ణ చైతన్య చేతుల మీదుగా మెమొంటోస్ ను కూడా అందజేశారు. ప్రధానంగా ఈ కార్యక్రమములో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, స్థానిక సర్పంచ్ జుత్తు నేతాజీ, కమిటీ వారి ఆధ్వర్యంలో, నరసన్నపేట డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ శిమ్మ చంద్ర శేఖరు,నీటి సంఘం అధ్యక్షులు జుత్తు అప్పలనాయుడు, సంపద రావు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ గ్రామానికి కనుమరోజే భోగి పండుగ....



**మెళియాపుట్టి, జనవరి 16, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలో గల కోసమాల గ్రామములో దేవాంగుల వీధిలో కనుమరోజే భోగి పండుగ జరుపుకుంటారు. ఇది వినడానికి ఆశ్చర్యంగా ఉన్న వాస్తవం. గ్రామంలో లోని దేవాంగుల వీధిలో ఎక్కువ మంది చేనేత కార్మికులు సంక్రాంతి రోజు వరకు తమ చేనేత వస్త్రాల నేత లో బిజీగా బిజీగా ఉంటారు . తయారు చేసిన వస్త్రాలు గ్రామాలలో విక్రయాలు చేస్తుంటారు. దేవాంగులు భోగి రోజున భోగి చేసుకోవడానికి సమయం ఉండేది కాదు. దీనితో కనుమ రోజు ఇక్కడ భోగి పండుగ చేసుకుంటారు.ఈ ఆచారం 70 ఏళ్ల పైనుంచి ఆనవాయితీ గా వస్తుందని దేవాంగులు తెలిపారు.ఈ సంవత్సరం కూడా శుక్రవారం నాడు కనుమ రోజు భోగి పండుగ గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మన వీరభద్రరావు, మోహన్ రావు, తేజేశ్వరరావు, డోలసురేష్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమావేశం



**జలుమూరు, జనవరి 16, మేజర్‌న్యూస్:** కరవంజి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992- 97 బ్యాచ్ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆ బ్యాచికి పనిచేసిన విశ్రాంతి ఉపాధ్యాయులు దుప్పల జగన్నాధ రావు, విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి పొన్నాన సింహాచలం వారికి విద్యార్థులందరూ ఘనముగా దుస్సాలవులతో సత్కరించారు. అదే బ్యాచికి చెందిన స్థానిక సర్పంచ్ జుత్తు నేతాజీ ని సత్కరించారు. ఈనాటి పూర్వపు ఈనాటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికకు 90 శాతం పైబడి కుటుంబాలతో హాజరైన తీరు ఎంతో ఆనందం కలిగించిందని పలువురు పేర్కొన్నారు. తమ యొక్క జ్ఞాపకాలను పలువురు పంచుకున్నారు..

## అచ్యుతాపురం, పరవాడ పోలీసుల మెరుపుదాడులు

### – పేకాట, కోడిపందాల స్థావరాలపై కేసులు నమోదు

### – 8 మంది అరెస్ట్, నగదు స్వాధీనం



**అనకాపల్లి, జనవరి 16, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో అచ్యుతాపురం, పరవాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కోడిపందాలు, జూదం ఆడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో మొత్తం 4 కేసులు నమోదు చేశారు.కేసు నెం.23/2026 కోడిపందాలు ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 3 పందెం కోళ్లు, రూ.1,310/- నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నెం.24/2026 జూదం ఆడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని, ఒక పట్టా రూ.1,780/- నగదును సీజ్ చేశారు. కేసు నెం.25/2026 కోడిపందాల స్థావరంపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 2 కోళ్లు, 980/- నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నెం.26/2026 జూదం ఆడుతున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, ఒక పట్టా, రూ.1,570/- నగదును స్వాధీనం చేసుకున్నారు. పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్.మల్లికార్జున రావు నేతృత్వంలో ఈ.బోనంగి గ్రామ శివార్లలో తనిఖీలు చేపట్టారు. కోడిపందాలు, పేకాట ఆడుతున్న వారిపై రెండు కేసులు నమోదు చేశారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 2 పందెం కోళ్లు, పేక ముక్కలు, ఇతర సామాగ్రి, రూ1,700/- నగదును స్వాధీనం చేసుకున్నారు.జిల్లాలో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు, జూదం, కోడిపందాల వంటి వాటికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ విష్ణు స్వరూప్ హెచ్చరించారు. అలాగే ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు.

# కోడిపందాలు, బళ్లాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**– మూడు గ్రామాల్లో పోలీసుల దాడులు – ఆరుగురు నిందితులు, నాలుగు కోళ్లు, ఒక నెంబర్ పట్టా, రూ.1870 /- నగదు స్వాధీనం**



**కశింకోట(అనకాపల్లి), జనవరి 16, మేజర్‌న్యూస్:** స్థానిక కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారయ్య పేట, చరకం, ఏనుగుతుని గ్రామాల అవుట్‌స్కర్ట్స్‌లో కోడి పందేలు, బల్ల ఆటలుపై కశింకోట పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడులు కశింకోట సీఐ ఏ. స్వామి నాయుడు మార్గదర్శకత్వంలో ఎస్ఐ లక్ష్మణరావు, సిబ్బందితో నిర్వహించిన దాడుల్లో బంగారయ్య పేట గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో నిర్వహించిన దాడిలో ఇద్దరు నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి రెండు కోళ్లు, రూ.650 /- నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే చరకం గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో నిర్వహించిన దాడిలో ఇద్దరు నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి రెండు కోళ్లు, రూ.530 /- నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏనుగుతుని గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో బల్లాటపై నిర్వహించిన దాడిలో ఇద్దరు నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి నెంబర్ పట్టా, రూ.720 /- నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ విధంగా మొత్తంగా ఆరుగురు నిందితులు, నాలుగు కోళ్లు, ఒక నెంబర్ పట్టా, రూ.1870 /- నగదు స్వాధీనం చేసుకొని, సంబంధిత కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు చేపట్టడం జరిగిందని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని కశింకోట పోలీసులు హెచ్చరించారు.

# విశాఖపట్నంలో ఘనంగా ముగిసిన రివైవల్ సమావేశాలు

**– డాక్టర్ రాజు ప్రకాష్ పాల్ దంపతులను సన్మానించిన టైటస్ గొర్లె**



**దేవరాపల్లి, జనవరి 16, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ దైవజనుడు డాక్టర్ రాజు ప్రకాష్ పాల్ జెస్సి పాల్ దంపతులను మండలంలోని కాశీపురం సీయోను ప్రార్ధన మందిరం దైవజనులు బిషప్ టైటస్ గొలెల్ల ఘనంగా సత్కరించారు.ద లార్డ్స్ చర్చి హైదరాబాద్ వారు నిర్వహించిన విశాఖపట్నం రివైవల్ మీటింగ్స్ గత మూడు రోజులు పాటు ఇందిరా ప్రియదర్శిని స్టేడియం విశాఖపట్నంలో ఘనంగా జరిగాయి. ప్రపంచ ప్రఖ్యాత ప్రసిద్ధిగాంచిన దైవజనులు ఇంటర్నేషనల్ యంగ్ డైనమిక్ స్పీకర్ ద లార్డ్ చర్చ్ వ్యవస్థాపకులు, అంతర్జాతీయ దైవజనులు ప్రపంచానికి దీవెనకరమైన పాత్ర డాక్టర్ జయపాల్ (జయపాల్ ఫౌండేషన్ చెన్నై) కుమారుడు రెవరెండ్ డాక్టర్ రాజ్ ప్రకాష్ పాల్, జెస్సి పాల్ దంపతులు ఉజ్జీవకరమైన ఆశీర్వాదకరమైన రక్షణార్థమైన సందేశాలను ఈ మూడు రోజులు అందించారు. ఇటువంటి ఉన్నతమైన గొప్ప దైవజనులు మన ప్రాంతానికీ రావడం ఆశీర్వాదమని టైటాస్ అన్నారు. పాస్టర్స్ ,అనేక మంది లక్షలాది మంది క్రైస్తవులు, క్రైస్తవులు యవనస్తులు అనేకమంది వాక్యము చేత, ఆరాధన చేత బలపరచబడి దీవించబడ్డారు. ఇటువంటి వారిని సన్మానించడం మహాభాగ్యంగా భావిస్తున్నామన్నారు. అనేక మంది దైవజనులు కలిపి ఆయన్ని సత్కరించారు. మరి ముఖ్యంగా ఈ కార్యక్రమములో నిస్సి మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ టైటస్ గొర్లె గ్రీటింగ్స్ తెలియజేస్తూ వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ మోజెస్ , పాస్టర్ యాంతోని రాజ్ పాస్టర్ అనిల్ , జార్జి బాబు,బిషప్ ఎల్ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# పోయిన బంగారాన్ని తిరిగి అందజేసిన గొల్లవిల్లి స్వాతికి అభినందనలు




**మునగపాక, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలంలో మంగళవారపు పేట గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో తీర్థ మహోత్సవంలో మునగపాక గ్రామానికి చెందిన ఆడారి భరద్వాజ్ తండ్రి దేవకి సుమారు నాలుగు తులాల బంగారం బ్రాస్లెట్ పోయినది, అదే గ్రామానికి చెందిన విశాఖ డైరీలో పీఎస్ గా పనిచేస్తున్న గొల్లవిల్లి సత్యనారాయణ కుమార్తె చిరంజీవి స్వాతి నీతి నిజాయితీగా నాలుగు తులాల బంగారు బ్రాస్లెట్లను స్టేజ్ దగ్గర ఉన్న ని ర్వాకులకు అందజేసింది, అక్కడ ఉన్న స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు, పెద్దలు బంగారం కంటే విలువైన నిజాయితీని నిరూపించిన స్వాతికి అభినందించారు.

# పుట్టపర్తి అఖండ జ్యోతి దర్శనం సర్వపాప నాశనం



**దేవరాపల్లి, జనవరి 16, మేజర్‌న్యూస్:** పుట్టపర్తి నుంచి వచ్చిన అఖండ జ్యోతి దేశ వ్యాప్తంగా పయనిస్తూ శనివారం ఉదయం 9 గంటలకు సబ్బవరం మండలంలో ప్రారంభమై వంగలి మీదుగా కోటపాడు మండలానికి చేరుకుని, చంద్రయ్యపేట, జోగన్నపా లెం , వారాడ మీదుగా దేవరాపల్లి మండలానికి చేరుకుంటుందని అన్నారు. దేవరాపల్లి మండలం ములకలాపల్లి, వేచలం, కొత్తపల్లి, కాశీపురం మీదుగా సాయంత్రం 6 గంటలకు దేవరాపల్లి చేరుకుంటుందని ప్రతీ ఒక్కరూ, సాయిభక్తులు, గ్రామస్తులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జ్యోతి దర్శనం చేసుకుని శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులు పొందాలని సత్యసాయి సేవా సంస్థల జోన్ ఇంచార్జ్ సి హెచ్. వి. రవిశంకర్ తెలియజేశారు.

## కాశీపురంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**– 500 మందికి వైద్య పరీక్షలు, మందులు పంపిణీ**




**దేవరాపల్లి, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశీపురం గ్రామంలో స్ఫూర్తి ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో గురువారం జరిగిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అదే గ్రామానికి చెందిన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ బొడ్డు దేముడు బాబు ఆధ్వర్యంలో డాక్టర్ పూడి శివాజీ, డాక్టర్ ఆదిరెడ్డి సుష్మ కళ్యాణి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మెగా వైద్య శిబిరం, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ రక్తదాన శిబిరం నిర్వహిస్తూ 10వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో మండల స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి సుమారు 500 మందికి ఉచితంగా షుగర్, బిపి, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. తగిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. 40 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కోలాటం, సంప్రదాయ నృత్యాలతో ఆనందంగా గడిపారు. స్ఫూర్తి ఫౌండేషన్ (కాశీపురం)వారు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ఘనంగా జరిగిన సంక్రాంతి వేడుకలు



**దేవరాపల్లి, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి వేడుకలను బద్దంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతీ ఇంట భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. సంక్రాంతిని పురస్కరించుకొని మామిడిపల్లిలో స్థానిక సర్పంచ్ కర్రి సూరినాయుడు అధ్వర్యలో నిర్వహించిన ముగ్గులు పోటీలు, క్రికెట్, బైక్ స్లో పోటీలు ఉత్సహంగా భరితంగా జరిగాయి. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు స్థానిక జెడ్పీటీసీ కర్రి సత్యం, మాజీ సిఎం సీపీఆర్వో పూడి శ్రీహరి, విశాఖపట్నం సిఐ సిహెచ్. సింహాద్రినాయుడు, వైస్ ఎంపీపీ పంచాద సింహాచలంనాయుడు, ఉప సర్పంచ్ చల్లా సుధాకర్ చేతులు మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ఏ. కొత్తపల్లిలో స్థానిక కోదండ రామాలయం ఆవరణలో నిర్వహించిన ముగ్గులు పోటీలు ఆకట్టుకున్నాయి. విజేతలకు ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ చేతులు మీదుగా అందజేశారు. ఏ.కొత్తపల్లిలో స్థానిక కోదండ రామాలయం ఆవరణలో నిర్వహించిన ముగ్గులు పోటీలు ఆకట్టుకున్నాయి. విజేతలకు ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మీ, స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ చేతుల మీదుగా అందజేశారు. కొత్తపెంటలో సైతం ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు స్థానిక సర్పంచ్ రొంగలి వెంకటరావు చేతులు మీదుగా అందజేశారు.

# మూడు గ్రామాలలో ఉత్సాహంగా కనుమ నాడు తీర్థాలు



**రావికమతం, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలంలో రావికమతం, గొంప, కొత్తకోట గ్రామాలలో కనుమ సందర్భంగా ఏర్పాటుచేసిన తీర్థ లలో ఆయా గ్రామాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రావికమతంలో కంచిపాటి వారిరామాలయం తీర్థం సందర్భంగా ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్, సైకిల్ స్లో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. గొంప భీమలింగేశ్వర స్వామి ఆలయం తీర్థం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నయి. కొత్తకోట దేవత అమ్మ తీర్థం సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించారు.

# కనుమ సందర్భంగా "గో పూజలు"..





**నరసన్నపేట, జనవరి 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భోగి,సంక్రాంతి, పండగలను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో . నిర్వహించుకున్నారు. శుక్రవారం కనుమ పండగ పురస్కరించుకొని రైతులు గో పూజలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ ప్రధానమైన పశువులను పూజించే సాంప్రదాయం కనుమ పండుగ రైతులు నిర్వహిస్తారు. వ్యవసాయంలో ప్రధాన భూమిక పోషిస్తున్న పశు సంపదను రైతులు పూజించి, వ్యవసాయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రార్థిస్తారు. దేశవానిపేట, బొరిగి వలస ప్రాంతాలలో గోపూజలను శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. బొరిగివలస గ్రామంలో నిర్వాహకులు రైతులకు ఉచితంగా పశు దానానందించారు.

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు...





నరసన్నపేట, జనవరి 16, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలో కలింగ కోమటి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. జబర్దస్త్ నూకరాజు టీం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అగ్నితో నిర్వహించిన విన్యాసం అబ్బుర పరిచింది. కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు యువతను అమితంగా ఆకట్టుకున్నాయి. నరసన్నపేట పట్టణానికి చెందిన జ్వాల టీం డాన్స్ ఆకర్షించింది. నరసన్నపేట కలింగ కోమటి (వైశ్య) సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాలలో జూనియర్ కళాశాల మైదానం అంతా సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన స్పాన్సర్స్ ను ఈ సందర్భంగా సన్మానించారు. కళింగ వైశ్య సంఘ ప్రతినిధులు ఉన్న వెంకటేశ్వరరావు , జామి వెంకట్రావు, వైశ్యరాజు కేశవరాజు, పొట్నూరు రమేష్, పలువురు వైశ్య సంఘ ప్రతినిధులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## పురాతన బౌద్ధ క్షేత్రం బొజ్జన్న తీర్థం పై ఏర్పాట్లపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేసిన కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 16, మేజర్‌న్యూస్:** ద్ధమత వైభవాన్ని, శిల్పకళను ప్రదర్శిస్తున్న బొజ్జన్నకొండ అనకాపల్లికి సమీపంలో, శంకరం గ్రామంలో ఉన్న బౌద్ధ సంస్కృతి మరియు కళలను తెలిపే ఒక అద్భుతమైన ప్రదేశం అని ఎమ్మెల్యే కొణతాల అన్నారు. పురాతన బౌద్ధ క్షేత్రం, చారిత్రికంగా ప్రసిద్ధి గాంచిన క్షేత్రానికి ప్రతి ఏటా కనుమ రోజు శుక్రవారం నిర్వహించనున్న బొజ్జన్నతీర్థం ఏర్పాట్లపై ప్రభుత్వ అధికారులతో ఏర్పాట్లపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేసిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ బొజ్జన్నతీర్థం ఏర్పాట్లు లైటింగ్, మంచినీరు, ఆరోగ్యం, రక్షణ, ట్రాఫిక్ ఏర్పాట్లు విషయంలో తీసుకున్న జాగ్రత్తలు గురించి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. అనంతరం విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య, అంబేద్కర్ బుద్ధ విహార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బౌద్ధమేళా లో ముఖ్య అతిథిగా పాల్గొని ఇది కేవలం కనుమ రోజు ఒక పండగ కాకుండా నిత్యం ఈ ఆరామాన్ని దర్శించుకునే విధంగా కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఉందని, ఇది పురాతన ప్రసిద్ధమైనటువంటి ప్రాంతం కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఈ కొండను బౌద్ధారామం గా గుర్తించి ఈ ప్రాంతానికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయమని కేంద్రానికి కి ఒక లేక పంపడం జరిగిందని, ఇక్కడ పిల్లలు ఆడుకునే విధంగా అతి త్వరలోనే పార్కు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ, మెడికల్ అండ్ హెల్త్, ఆర్కియాలజీ, ఫైర్ డిపార్ట్మెంట్ల అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సిబిసిఎన్‌సి సంస్థ కు సంబంధించిన ఆస్తులు

**- దోచేసిన వారిపై చర్యలు తీసుకుంటాం - సిబిసిఎన్‌సి స్థలాలు ఆస్తులు - భక్తులు సమర్పించే కానుకలు కాపాడడమే ప్రధాన లక్ష్యం - సంస్థను బలోపేతం చేసి బాప్టిస్ట్ చర్చలను కాపాడుతాం - అధ్యక్షులు అదృష్ట కుమార్**



**నర్సీపట్నం, జనవరి 16, మేజర్‌న్యూస్:** 78 వ ఉత్తర సర్కారుల బాప్టిస్ట్ సంఘముల సంవత్సరిక మహాసభ లో పెద్దలు పలు తీర్మానాలు చేశారు. 1948 సం. లో ప్రారంభించబడిన సి బి సి ఎన్ సి సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము లో సుమారు 7 రాష్ట్రాల్లో( అవనిగడ్డ నుండి సొంపేట) విశేషముగా విద్య, వైద్య, ఆధ్యాతిక సేవలను అందించిన సి బి సి ఎన్ సి లోనికి కొంత మంది అక్రమార్కులు బయలుదేరి సంస్థకు చెందిన కోట్లాది రూపాయల విలువైన ఆస్తులను అన్యాక్రాంతం చేయుచున్నారు అని తెలిపారు. ఇంతకు ముందే ఆక్రమించుకున్న ఆక్రమణలు బయటపడకుండా ఉండటానికి సి బి సి ఎన్ సి నాయకులుగా చలామణి అవుచున్నారు. ఇలాంటి అక్రమార్కుల బారి నుండి సంస్థను, ఆస్తులను పరిరక్షించు కోవాలి అని జనవరి 14 ౘ 15 తేదీలలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చి, అనకాపల్లి లో సి బి సి ఎన్ సి, ప్రెసిడెంట్ డా.కే .అదృష్ట కుమార్ అధ్యక్షత న జరిగిన 78 వ ఉత్తర సర్కారుల బాప్టిస్ట్ సంఘముల సంవత్సరిక మహాసభ లో ఈ తీర్మానములు చేశారు చేశారు. సంస్థ పేరు మీద అనేక మంది అక్రమార్కులు ప్రవేశించి, గతం లో భూ కబ్జా చేసి ఆస్తులు ఆక్రమించు కున్న వారికి ఎలా కొమ్ము కాస్తున్నారో. సి బి సి ఎన్ సి ,జనరల్ సెక్రటరీ,రెవ. అడ్డూరి. ప్రసన్న కుమార్ సభ కు తెలిపారు. చర్చి లలో భక్తులు ఇచ్చే కానుకలను లెక్క పత్తా లేకుండా ఖర్చు పెడుతూ,కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోపిడీ చేయుచున్నారు అని వివరించారు . ప్రజా సమర్పించే కానుకలు తప్పుడు రిజిస్ట్రేషన్ తో కాల్ చేసిన స్థలాలు కాపాడతామని తెలిపారు .సిబి సి ఎన్ సి కి చెందిన చర్చి ఆస్తిని ఈ నాయకులు వారి స్వంత ఆస్తిగా భావించి , వారి పేరులు మీద సొసైటీ, ట్రస్ట్ గ రిజిస్ట్రేషన్ చేయించుకొని ఎటు వంటి అనుమతులు గాని, ఆర్ధిక సమాచారం గాని అటు సి బి సి ఎన్ సి సంస్థకు తెలపకుండా చలామణి అవుతున్నారని అన్నారు . స్వంత చర్చి లు పెట్టుకొని సి బి సి ఎన్ సి సంస్థ అనుమతి లేకుండా 'బాప్టిస్ట్ చర్చి అని పేర్లు పెట్టుకొని సమస్త ఉనికికి భంగం కల్గించుచున్నారు. ఈలాంటి మాఫియా నాయకులపై ప్రభుత్వానికి, ఆయా జిల్లాల కలెక్టర్లుకు, ఆడిట్ అధికారులకు, ఇన్కమ్ టాక్స్ అధికారులకు, రెవిన్యూ అధికారులకు పిర్యాదు చెయ్యాలని తీర్మానం చేశామన్నారు. ఈ విషయం లో ఈ మహా సభ లో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈటాసి, లిగల్ ఆఫీసర్, మోహన్ మూర్తి ద్రుష్టి కి తీసుకొని వెళ్లడం జరిగింది. సంస్థ హాస్పిటల్స్ ద్వారా సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించులాగున చర్యలు తీసుకుంటాము అని . తెలిపారు. ఈ మహాసభలో లో రెవ్.డా.డి.జాన్ . అప్పాజీ దైవ సందేశం అందించిరి. అవనిగడ్డ నుండి సోంపేట వారు వున్నా బాప్టిస్ట్ సంఘాల ప్రతినిధులు, కృష్ణ, గోదావరి, నార్తర్న్ అసోసియేషన్ నాయకులు, ట్రెజరర్, రెవ్ .జైపాల్ బాబు, ఈ , ఎఫ్ సభ్యులు అందరూ పాల్గొనిరి.

## నేడే హలా హలేశ్వర స్వామి యాత్ర..



**నరసన్నపేట, జనవరి 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలోని అంపలాం గ్రామ చేరువలో శ్రీ హలా హళేశ్వర శ్రీరాంపాడు యాత్ర నిర్వహణ శనివారం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. చారిత్రక విశిష్టత కలిగిన హలా హలేశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. 16వ శతాబ్దము నాటి దేవాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సుమారు కోటి రూపాయలు నిధులు వెచ్చించి నూతనంగా ఆలయ పూనః ప్రతిష్ట చేశారు. నూతనంగా నిర్మించిన ఆలయం సుందరంగా భక్తులకు దర్శనమిస్తుంది. ప్రతి ఏటా ముక్కనుమ రోజు యాత్ర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. భక్తులు క్రమశిక్షణ పాటించి వరుస క్రమంలో స్వామివారిని దర్శించుకోవాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భక్తులందరూ సహకరించాలని ఆలయ కమిటీ నిర్వాహకుల విజ్ఞప్తి చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## సూర్యనారాయణ నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకం

### ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



**అరసవల్లి, జనవరి 16, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు గుండ అప్పల సూర్యనారాయణ అకాల మరణం పట్ల ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అరసవల్లిలోని సూర్యనారాయణ స్వగృహానికి వెళ్లిన ఆయన, అప్పల సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ.. విలువలు, నిజాయితీ, క్రమశిక్షణతో కూడిన సూర్యనారాయణ నాయకత్వం ఎప్పటికీ ప్రేరణ అందిస్తుందని కొనియాడారు. అనంతరం ఆయన సతీమణి లక్ష్మీదేవమ్మను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, వ్యక్తిగతంగా ఓదార్పునిస్తూ వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కేజీహెచ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి..!



**వన్ టౌన్, జనవరి 16, మేజర్‌న్యూస్:** విశాఖ కింగ్ జార్జ్ ఆస్పత్రిలో గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ ఈనెల 16 తేదీ ని మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.దీనితో హాస్పిటల్ సిబ్బంది వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రాంభించారు. మృతుడు వివరాలు కోసం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు. మృతుడు ను ఎవరైనా గుర్తిస్తే వన్ టౌన్ సిఐ నెంబర్ 9440796019 లేదా వన్ టౌన్ స్టేషన్ కైన తెలియజేయాలని కోరారు. ప్రస్తుతం మృతదేహం కేజీహెచ్ మార్చురీ లో పోలీసులు భద్రపరిచారు.

## పోటీలో విజేతలకు బహుమతులు



**నక్కపల్లి, జనవరి 16, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతపు కలలను కాపాడాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందనీ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని గునుపూడి గ్రామంలో గ్రామ యువకుడు దట్టీ లోవరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులు పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ పోటీలో విజేతలకు రామకృష్ణ తో పాటు పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు (మ ణి రాజు), గ్రామ సర్పంచ్అయినంపూడి చిన్న పేర్రాజు( బాబు) ల చేతులమీదుగా బహుమతులను అందజేశారు . యువకులకు వాలీబాల్ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి సంబంధించిన పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల ముఖ్యనాయకులతో సమావేశమైన

**- ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావు : మాజీ ఎంపీపీ పప్పులు చలపతిరావు**



**అచ్చుతాపురం, జనవరి 16, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజక వర్గంలో అచ్యుతాపురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు నియోజవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు చేసిన సేవలను స్మరిస్తూ పేద ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు. ప్రగడ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సృష్టికర్త, ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి వర్ధంతి వేడుకలు ఎలమంచిలి నియోకవర్గంలో ప్రతి గ్రామంలో నిర్వహించాలని, తెలుగుదేశం పార్టీ విధానాలను మరియు సిద్ధాంతాలను ప్రజలకు వివరించి, స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు వెళుతుందని, స్థానిక ఎన్నికలలో గెలిపే ధ్యేయంగా ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి శివన్నారాయణ మూర్తి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గెలిచిన మహిళలకు చీరలు పంపిణీ



**అచ్చుతాపురం, జనవరి 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం వెంకటాపురంలో మూడు రోజుల పాటూ నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో భాగంగా శుక్రవారం ముగింపు వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మూడు రోజుల పాటూ నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలైన వంటల పోటీలు,ఆటల పోటీలలో గెలుపొందిన అచ్యుతాపురం మండల అంగన్వాడీ టీచర్లకు ఎమ్మెల్యే చేతుల మీదగా చీరలు బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ఉత్సాహం, ఆనందం, ఐక్యత. అలాంటి పండుగను నియోజకవర్గ స్థాయిలో జరుపుకోవడం ప్రత్యేకతగా నిలిచిందన్నారు. తొలిసారి ఎన్నికై శాసనసభకు అడుగుపెట్టిన ఎమ్మెల్యేగా కూడా ఈ వేడుకల్లో పాల్గొని ప్రజలతో కలిసి సంబరాలు చేసుకోవడం తనకి,ఈ ప్రాంతానికి మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. ప్రజాప్రతినిధి అంటే వేదికలకే ఉపన్యాసాల వేదికలకే పరిమితం కాకుండా, ప్రజల మధ్య ఉండాలనే సందేశం ఈ కార్యక్రమాల ద్వారా స్పష్టంగా తెలుసుకోవచ్చన్నారు. అలాగే వివిధ కళాకారుల తమ ప్రతిభను ప్రదర్శించి, వేడుకల్ని తిలకించేందుకు వచ్చిన ప్రజలను అలరించారన్నారు.మరింత ఉత్సాహం ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే తప్పెడు గుళ్ళు కళాకారులతో ఆ వాయిద్యాన్ని తాను ధరించి,మ్రోగించానన్నారు. జబర్దస్త్ నుంచి కూడా కళాకారుల వచ్చి తమ ఉత్తమ ప్రదర్శనల ద్వారా ప్రేక్షకులకు ఆనందాన్ని ఇచ్చినందున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వేడుకలు ఘనంగా నిర్వహించి,కూటమి నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓటమి నాయకులు గ్రామ ప్రజలు యువకులు వీర మహిళలు తదిరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ఎల్ఈడి స్క్రీన్‌లతో వినూత్న అవగాహన




**అనకాపల్లి, జనవరి 16, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ సరికొత్త పంథాను అనుసరిస్తోంది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి వారి ఆదేశాల మేరకు అనకాపల్లి పట్టణంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన నెహ్రూ చౌక్ (నాలుగు రోడ్ల) జంక్షన్ వద్ద ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ?ఈ కార్యక్రమం గురించి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రజలకు దృశ్యరూపంలో సందేశాలు పంపడం ద్వారా ట్రాఫిక్ నిబంధనల పట్ల మెరుగైన మార్పు వస్తుందని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల కలిగే ప్రాణాపాయం, ప్రమాద తీవ్రతపై వీడియోల ద్వారా అవగాహన. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్( ఏఎన్పీఆర్) కెమెరాల పనితీరు, నిబంధనలు ఉల్లంఘిస్తే ఆటోమేటిక్ చలానాలు ఎలా పడతాయో వివరణ. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే అనర్థాలు, శిక్షల గురించి హెచ్చరిక. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు, జంప్ చేస్తే జరిగే ప్రమాదాలు. ప్రతీ వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలనే సూచనలు ప్రదర్శిస్తామన్నారు. "సాంకేతికతను ఉపయోగించుకుని ప్రజలకు చేరువవ్వడమే మా లక్ష్యమని, నెహ్రూ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ఈ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా నిరంతరం ట్రాఫిక్ నిబంధనలను ప్రదర్శించడం జరుగుతుంది. వాహనదారులు పోలీసులకు సహకరించి, చట్టాలను గౌరవించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ వివరించారని తెలిపారు." ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో అంగరంగ వైభవంగా 'మకరజ్యోతి' వేడుకలు

**- సినీ సంగీత దర్శకులు కోటి. సింగర్ మనో ఇతర కళాకారులకు ఘన సత్కారం - తెలుగు సంస్కృతి సంప్రదాయాల పండగలను ఘనంగా నిర్వహిద్దాం : స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, జనవరి 16, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో మకరజ్యోతి మహోత్సవాలు రెండో రోజు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం అయ్యప్ప స్వామి రథయాత్ర ఐదు రోడ్ల జంక్షన్, కృష్ణ బజార్ మీదుగా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు కోలాటాల నడుమ కోలాహలంగా సాగింది. వెంకటేశ్వర స్వామి ఆలయంలో గౌరవ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయకుడు మనో పాల్గొని రథయాత్రలో అయ్యప్ప ఆలయానికి చేరుకున్నారు. స్థానిక స్టేడియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో కోటి, మనో తమ పాటలతో అలరించారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే



యూపీ అడిషనల్ డిజిజి సత్యనారాయణ, సత్యసాయి జిల్లా జేసీ భరద్వాజ్, గాయకుడు ధీరజ్‌లను కూడా గౌరవించుకున్నారు. తెలుగు మహాసభల విజయవంతమైన నిర్వహణకు గాను స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులను గజల్ శ్రీనివాస్ బృందం గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. 1983 నుంచి స్వర్గీయ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక వేడుకలు నిరంతరంగా జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఏటా సంక్రాంతి వేళ స్థానిక కళాకారులను, ఉన్నత స్థాయి అధికారులను సన్మానించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం (జనవరి 16) రాత్రి 'పండు మాస్టర్ల కొరియోగ్రఫీలో జబర్దస్త్, ఢీ షో కళాకారులతో 'డాన్స్ బేబీ డాన్స్' కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ రాజేష్, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి బిజెపి జనసేన నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.